**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028

పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

**తెలుగు దినపత్రిక**

**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028

పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

సంపుటి : 02 సంచిక :115 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, మంగళవారం.18.03.2025 పేజీలు :8, వెల : రూ.4

## విజన్-2047 డాక్యుమెంట్‌పై చర్చ - పివి సంస్కరణలతోనే అభివృద్ధి పరుగులు

అమరావతి, పలనాడు జ్యోతి : విజన్ 2047ను సక్సెస్ చేసే బాధ్యత ఎమ్మెల్యేలదే అని, విజన్ డాక్యుమెంట్ అమలుకు ఎమ్మెల్యేలకు పూర్తిగా సహకరిస్తాం అని సీఎం చంద్రబాబు తెలిపారు. నియోజక వర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్లను సభ్యులకు అందిస్తాం అని, ప్రతి ఒక్కరిని విజన్ 2047లో భాగస్వామ్యులను చేయాలన్నారు. ప్రతీ ఏడాది 15 శాతం గ్రోత్ రేట్ ఉండాలని, వికసిత్ భారత్ -2047 కల్లా దేశం 30 ట్రిలియన్ డాలర్ల జీడీపీకి చేరాలన్నారు. ఆనాడు హైదరాబాద్‌ను విజన్ 2020 పేరుతో అభివృద్ధి చేశామని, ఇప్పుడు దేశంలోనే తలసరి ఆదాయంలో హైదరాబాద్ నంబర్ వన్ అయిందని సీఎం చెప్పారు. విజన్-2047 డాక్యుమెంట్‌పై ఏపీ అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా మాట్లాడుతూ, 2047 నాటికి ప్రపంచ వ్యాప్తంగా అగ్రజాతిగా భారతీయులే నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 వికసిత్ భారత్‌ను ప్రధాని మోడీ అమలు చేస్తున్నారు. అందుకే ఏపీ కూడా అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ రూపొందించాం. ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగాం. దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాలి. 1990ల్లో సమైక్య ఆంధ్రప్రదేశ్‌కు విజన్ 2020 తీసుకువచ్చాం. చెప్పినదానికంటే ఎక్కువ ఉమ్మడి రాష్ట్రానికి ప్రయోజనం కలిగింది. ప్రస్తుతం 2047 విజన్ డాక్యుమెంట్‌లో ఎమ్మెల్యేలను భాగస్వాములను చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్లను కూడా రూపొందించాం. 2047 నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకనామీగా మారటమే లక్ష్యం. అలాగే రూ.308 లక్షల కోట్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు చేశాం. ప్రతి ఏటా 15 శాతం వృద్ధి రేటుతో రూ.55 లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యం పెట్టుకున్నాం..అని సీఎం చంద్రబాబు చెప్పారు.




పివి సంస్కరణలతోనే అభివృద్ధిలో దేశం పరుగులు.

స్వాతంత్ర్యం సిద్ధించి 2047 సంవత్సరం నాటికి వందేళ్లు కూడా పూర్తవుతాయి. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు తీసుకువచ్చిన సంస్కరణలతో దేశం వృద్ధి బాటలో నడుస్తోంది. ఈ సంస్కరణల్లో 1 శాతంలో నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నా. మన జనాభా కూడా మనకు సంపాదన సాధించే వనరుగా మారుతుంది. స్వర్ణాంధ్ర సాధన కోసం కొన్ని ప్రత్యేకమైన లక్ష్యాలను కూడా నిర్దేశించుకున్నాం. పట్టణ ప్రాంత జనాభా తక్కువగా ఉన్న రాష్ట్రం ఏపీ. ఎగుమతుల విలువ కూడా గణనీయంగా పెరగాల్సి ఉంది. అందుకు అనుగుణంగా 1%శ్రీ% సూత్రాలను నిర్దేశించుకుని స్వర్ణాంధ్ర విజన్ వైపు అడుగులు వేస్తున్నాం. పేదరికం లేని సమాజం, అన్ని అంశాల్లో టెక్నాలజీ అనుసంధానం, పీ4 లాంటి అంశాలను ఇందులో పొందుపరిచాం..అని సీఎం పేర్కొన్నారు.

## 'ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదు'- న్యూజిలాండ్ ప్రధానితో మోదీ చర్చలు

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు చర్చలు ప్రారంభించాలని భారత్, న్యూజిలాండ్ నిర్ణయించాయి. రక్షణ, భద్రతాపరమైన సంబంధాలు బలోపేతం సహా సంస్థాగతపర్చాలని నిశ్చయించాయి. రక్షణ రంగంలో సహకారం కోసం రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని అంగీకారానికి వచ్చాయి. భారత పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లుక్సాన్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారు. వాణిజ్యం, వ్యవసాయం, విద్య, రక్షణ రంగాల్లో సంబంధాలను విస్తృతపర్చుకోవాలని ఇరువురు నాయకులు నిర్ణయించారు.

"ఉగ్రవాదంపై మా ఇద్దరిది (న్యూజిలాండ్ ప్రధాని) ఒకే అభిప్రాయం. 2019 మార్చి15న క్రైస్ట్ చర్చిపై ఉగ్రదాడి జరిగినా లేదా 2008 ముంబయి దాడులు అయినా ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న ఆమోదయోగ్యం కాదు. ఉగ్రవాదానికి పాల్పడే వారిపై కఠిన



చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఉగ్రవాదం, వేర్పాటువాదంపై భారత్, న్యూజిలాండ్ కలిసి పనిచేస్తాయి. న్యూజిలాండ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలపై మా ఆందోళనను తెలియజేశాం. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వ్యతిరేకంగా భారత్‌కు న్యూజిలాండ్ ప్రభుత్వం సాయం చేస్తుందని విశ్వసిస్తున్నా."

– నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి భారత్, న్యూజిలాండ్ మద్దతిస్తాయని ప్రధాని మోదీ తెలిపారు. ఇరు దేశాలు అభివృద్ధి విధానాలు విశ్వసిస్తాయని, విస్తరణవాదాన్ని కాదని అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఎదురవుతున్న సమస్యలు గురించి ప్రధాని మోదీతో చర్చించానని న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లుక్సాన్ తెలిపారు.

## వివాదాస్పదంగా మారిన త్రిభాషా విధానం

అమరావతి, పలనాడు జ్యోతి : వివాదాస్పదంగా మారిన త్రిభాషా విధానం నేడు అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన లఘు చర్చలో 'స్వర్ణాంధ్ర విజన్-2047'ప్రణాళిక కింద రూపొందించిన నియోజకవర్గాల-2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించి, ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా త్రిభాషా విధానంపై తమ ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా వెల్లడించారు.

త్రిభాషా విధానంపై చంద్రబాబు వ్యాఖ్యలు

చంద్రబాబు మాట్లాడుతూ త్రిభాషా విధానంలో ఎలాంటి తప్పులేదు అని స్పష్టం చేశారు. భాష అనేది కేవలం కమ్యూనికేషన్ సాధనం మాత్రమేనని, భావవ్యక్తీకరణకు ఉపయోగపడే సాధనమని వివరించారు. ఇంగ్లీష్ మీడియం ద్వారా మాత్రమే నాలెడ్జ్ పెరుగుతుందనడం తప్పుడు అభిప్రాయం. మాతృభాషలో విద్య అభ్యసించినవారే ప్రపంచ వ్యాప్తంగా అత్యుత్తమ స్థాయికి ఎదిగారు" అని అన్నారు. అలాగే, భాషలను ద్వేషించడం అనవసరమని పేర్కొన్నారు. మన మాతృభాష తెలుగు. హిందీ మన జాతీయ భాష. ఇంగ్లీష్ అంతర్జాతీయ భాష. మన యువత ఉద్యోగ, వ్యాపార అవకాశాల కోసం జపాన్, జర్మనీ, ఇతర దేశాలకు వెళ్తున్నారు. అవసరమైతే ఆయా భాషలను నేర్చుకోవాలి. భాషలు ఎంత ఎక్కువగా నేర్చుకుంటే అంత ప్రయోజనం" అని చంద్రబాబు అన్నారు.

తమిళనాడులో వ్యతిరేకత – ఏపీ సీఎం ప్రకటన ప్రాధాన్యం



త్రిభాషా విధానాన్ని తమిళనాడు వంటి కొన్ని దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ప్రత్యేకంగా చర్చనీయాంశంగా మారాయి. విద్యా వ్యవస్థలో భాషలకు సంబంధించి ఏపీ తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో మరింత ప్రాధాన్యత పొందనున్నాయి.

## ఉపాధి హామీ పనులు - వైఎస్సార్సీపీ హయాంలో రూ.250 కోట్ల అవినీతి: పవన్ కల్యాణ్

అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీ శాసనసభలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి అంశంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారు. వైఎస్సార్సీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతిని గుర్తించామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు తమ దృష్టికి తెచ్చారని పవన్ వెల్లడించారు. దానిపై విచారణ సాగుతోందన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం కేంద్రం పరిధిలో ఉంటుందని అసెంబ్లీలో పవన్ ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతిపై విచారణ చేపట్టి కొందరిపై చర్యలు తీసుకున్నాం.



సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్ మూడు అంశాలతో ఈ అవినీతి నియంత్రణ చేస్తున్నాం. గతంలో జరిగిన అవినీతి సొమ్ములో రూ. 71 కోట్లు రికవరీ చేశాం. ఎక్కువ ఆధారాలు దొరక్కపోవటంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఉపాధి హామీ వేతనాల సవరణ అంశం కేంద్రం పరిధిలోని అంశం. కూలీలకు వేతనాల పెంపు కేంద్రం పరిధిలోనే ఉంది. రాష్ట్రంలోని 55 మండలాల్లో 150 రోజుల పాటు పనిదినాలు కల్పిస్తున్నాం.' -పవన్ కల్యాణ్, ఉపముఖ్యమంత్రి

## అసెంబ్లీలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు తన రాజకీయ ప్రయాణం, గత ఓటముల విశ్లేషణ, భవిష్యత్ దృష్టిపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2004, 2019 ఎన్నికల్లో పార్టీ ఎదుర్కొన్న పరాజయాలకు తానే బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించారు. తన పాలనలో తీసుకున్న విధానాలు, నిర్వహణలోని లోపాలు ఓటమికి కారణమని స్పష్టంగా తెలిపారు. "పని, పని అంటూ నేను పని చేశాను. కానీ కొన్ని కీలకమైన అంశాల్లో సమన్వయం లోపించడమే ఓటమికి ప్రధాన కారణం" అని ఆయన అన్నారు.

గత ఓటములపై చంద్రబాబు విశ్లేషణ

2004, 2019 ఎన్నికల్లో టీడీపీని ఓటమికి దారి తీసిన అంశాలను చంద్రబాబు ప్రస్తావించారు. తన విధానాలు, తీసుకున్న నిర్ణయాలే ఓటమికి కారణమని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలతో సరైన సమన్వయం లేకపోవడం, ప్రజలకు తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సరిగ్గా వివరించకపోవడం ఓటమికి కారణంగా పేర్కొన్నారు. అయితే, ఓటములను ఓపికగా స్వీకరించానని, వాటి నుంచి పాఠాలు నేర్చుకున్నానని స్పష్టం చేశారు. "నాకు నా విధానాల మీద పూర్తి నమ్మకం ఉంది. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటాను" అని అన్నారు.

2047 నాటికి తెలుగు జాతి నెంబర్ 1

తెలుగువారి ప్రతిభ, రాష్ట్ర అభివృద్ధిపై నమ్మకం వ్యక్తం చేసిన చంద్రబాబు, "2047 నాటికి తెలుగు జాతి ప్రపంచంలో నెంబర్ 1 స్థానంలో ఉంటుంది" అని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు తమ ప్రతిభను నిరూపించుకుంటూ ఉన్నారని, భవిష్యత్తులో మరింత ప్రాధాన్యం పెరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలుగువారి ప్రతిభను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

తెలుగువారి గ్లోబల్ గుర్తింపు

ప్రపంచంలోని ఏ అభివృద్ధి చెందిన ప్రాంతానికి వెళ్లినా తెలుగువారు అక్కడ పెద్ద సంఖ్యలో ఉంటారని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. "తెలుగు ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు. ఇది మనం తీసుకొచ్చిన సంస్కరణల ఫలితమే" అని ఆయన తెలిపారు. భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయాన్ని కలిగి ఉన్న ప్రజల్లో 33 శాతం తెలుగువారేనని పేర్కొన్నారు. "మన కృషితో 2047 నాటికి తెలుగు జాతి ప్రపంచంలోనే నెంబర్ 1 స్థానంలో నిలుస్తుంది" అని ఆయన ధీమాగా ప్రకటించారు.

రాష్ట్ర అభివృద్ధిపై చంద్రబాబు దృష్టి

సీఎం చంద్రబాబు తన హయాంలో అమలు చేసిన సంస్కరణలు రాష్ట్ర అభివృద్ధికి



కొత్త మార్గాన్ని చూపాయని చెప్పారు. ముఖ్యంగా ఆర్థిక రంగంలో, ఐటీ రంగంలో చేసిన విప్లవాత్మక మార్పులు గురించి వివరించారు. "గతంలో మనం తీసుకొచ్చిన సంస్కరణలు ప్రపంచానికి మార్గదర్శకంగా మారాయి" అని ఆయన పేర్కొన్నారు. ఐటీ రంగంలో తీసుకొచ్చిన అభివృద్ధితో ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికి ఒక ఐటీ హబ్‌గా మారిందని చెప్పారు.

దీర్ఘకాలిక ప్రణాళికలే విజయానికి మార్గం

చంద్రబాబు ప్రజల సమస్యల తాత్కాలిక పరిష్కారం కంటే దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. "ప్రతి సమస్యకు తాత్కాలిక పరిష్కారం చూపడమే కాకుండా, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలి" అని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి తన ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోందని తెలిపారు. "ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం లేకుండా ముందుకు సాగాలి" అని చంద్రబాబు నాయుడు తెలిపారు.

భవిష్యత్ కార్యాచరణ

భవిష్యత్తులో మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. "రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు నా కృషి నిరంతరం కొనసాగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలు రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు దోహదం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. "ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## చేనేత కార్మికులకు ఫ్రీ కరెంట్ - ఏపీ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్

అమరావతి, పలనాడు జ్యోతి : సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ కొనసాగుతోంది. ఈ క్రమంలో పలు నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. చేనేత కార్మికుల ఇళ్లకు 200ల యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఉపాధ్యాయుల బదిలీల నియంత్రణ చట్ట సవరణ బిల్లును ఆమోదించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపైనా కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. ఈ అంశంపై ఇటీవల రాజీవ్‌రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదికపై మంత్రిమండలి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

మరికొన్ని కేబినెట్ నిర్ణయాలు :

రాజధానిలో భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలకు



ఆమోదం

నంబూరులో వీవీఐటీయూకు ప్రైవేట్ వర్సిటీ హోదా కల్పిస్తూ నిర్ణయం

అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో రెన్యువబుల్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు పచ్చజెండా

పలు సంస్థలకు భూకేటాయింపులకు మంత్రిమండలి ఆమోదం

వైఎస్ఆర్ తాడిగడప పురపాలిక పేరును తాడిగడపగా మారుస్తూ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్

సీఎం కార్యాలయంలో ముగ్గురు ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల పోస్టులకు ఆమోదం

## అమెరికా విధించిన సుంకాల పట్ల భారత్ సానుకూలత

న్యూఢిల్లీ :పలనాడు జ్యోతి: అమెరికా జాతీయ నిఘా సంస్థ డైరెక్టర్ తులసి గబ్బార్డ్ భారత్ రెండున్నర రోజుల పర్యటన నిమిత్తం ఆదివారం ఢిల్లీకి చేరుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిఏటా రైసినా డైలాగ్స్ (బహుపాక్షిక సమావేశం) జరుగుతుంది. ఈ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'భారత్-అమెరికాల మధ్య ఆర్థిక సంబంధాన్ని బలోపేతం చేసే అవకాశం ఉంది. అమెరికా విధిస్తున్న టారిఫ్‌లపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఊహించాను. కానీ ప్రతికూలత కంటే.. సుంకాల పట్ల మరింత సానుకూలంగా భారత్ ఉన్నందుకు సంతోషంగా ఉన్నాను. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఏది మంచిదో, దేశ ప్రజలకు అందుబాటులో ఉన్న అవకాశాల గురించి ప్రధాని మోడీ పరిశీలిస్తున్నారు. మోడీ ఏవిధంగా ఉన్నారో.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఆ దేశ ఆర్థిక ప్రయోజనాలు, అమెరికన్ ప్రజల ప్రయోజనాల కోసం అదే చేస్తున్నారు. ట్రంప్-మోడీలు ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థల బలోపేతానికి మంచి పరిష్కారం కోసమే చూస్తున్నారు' అని ఆమె అన్నారు.

## భారత్ దెబ్బకు పాకిస్థాన్ విలవిల- ఏకంగా రూ. 740 కోట్లు లాస్! -

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : 2025 ఛాంపియన్స్ ట్రోఫీ వల్ల పాకిస్థాన్?కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చిన పాక్? ఆర్థికంగా భారీగా నష్టపోయినట్లు తెలుస్తోంది. టోర్నమెంట్ నిర్వాహణతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయినట్లు కథనాలు వస్తున్నాయి. దీంతో నష్టాన్ని పూడ్చుకోవడానికి బోర్డు సతమతమవుతోంది. ఆటగాళ్ల ఫీజులు తగ్గించే ఆలోచన చేస్తున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. దాదాపు 29 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్? ఆతిథ్య హక్కులు దక్కించుకున్న పాకిస్థాన్ స్టేడియాల రెనొవేషన్ పనులపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే 58 మిలియన్ డాలర్లను రావల్పిండి, లాహోర్, కరాచీ స్టేడియాల ఆధునీకరణ పనుల కోసం వెచ్చించింది. ఇక ఈవెంట్ సన్నాహాల కోసం మరో 40 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. అంటే దాదాపు




98 మిలియన్ డాలర్ల ఖర్చు అయ్యింది! అయితే హోస్టింగ్ ఫీజు కింద పీసీబీకి 6 మిలియన్ డాలర్లే అందినట్లు తెలుస్తోంది. మరోవైపు టికెట్ విక్రయాలు, స్పాన్సర్?షిప్?లు కూడా అంతంత మాత్రంగానే వచ్చాయి. దీంతో పీసీబీకి (మిగతా 5 లో)

# "బంగారం ఎగిరి వస్తోంది" – ఏజెంట్లకు ప్రయాణ చార్జీలు, భారీగా కమీషన్లు!



హైదరాబాద్, పలనాడు జ్యోతి : రోజురోజుకు పుత్తడి ధర పెరుగుతోంది. భవిష్యత్తులో ఇంకెంతకు చేరుతుందో అంచనా వేయటం సవాల్‌గా మారిన పరిస్థితుల నేపథ్యంలో ఈ అవకాశాన్ని సొమ్ము చేసుకునేందుకు స్మగ్లర్లు సిద్ధమయ్యారు. గల్ఫ్ దేశాల్లో చౌకగా దొరిగే బంగారాన్ని విమానాల్లో ఇక్కడికి తరలిస్తున్నారు. పేదలు, వారి అవసరాలను ఆసరా చేసుకుని స్మగ్లర్లుగా రంగంలోకి దింపుతున్నారు.

బంగారం ధరలు రోజురోజుకూ ఆకాశాన్నంటుతున్న తరుణంలో గల్ఫ్‌దేశాల నుంచి ఇక్కడికి పెద్దఎత్తున బంగారం స్మగ్లింగ్ జరుగుతోంది. ఏజెంట్లుగా పనిచేసిన వారికి ఎంతో కొంత కమీషన్ ఇచ్చి దొంగ బంగారాన్ని అధిక ధరకు విక్రయిస్తుంటారనేది బహిరంగ రహస్యం. కొందరు అధికారులు మామూళ్ల మత్తులో స్మగ్లర్లకు సహకరిస్తుంటారనే ఆరోపణలున్నాయి.

బంగారం ధర తులం 80వేల మార్కును దాటి పోయింది. భవిష్యత్తులో ఇంకెంత పెరుగుతుందో అంచనా వేయటం సవాల్‌గా మారింది. ఇదే సమయంలో స్మగ్లర్లు రంగ ప్రవేశం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువతను లక్ష్యంగా చేసుకొని బంగారం అక్రమంగా తరలిస్తున్నారు. హైదరాబాద్ నగర శివారున ఉండే ఆటోడ్రైవర్ కొద్దిరోజుల క్రితం ఏజెంట్ సాయంతో పాస్‌పోర్టుకు దరఖాస్తు చేశాడు. క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన పోలీసులు ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. బంగారం స్మగ్లర్లు పాస్పోర్టుకు దరఖాస్తు చేయించారని, వారు చెప్పిన ప్రాంతానికి వెళ్లి తీసుకొచ్చి ఇస్తే ప్రయాణ ఖర్చులు, కమీషన్ ఇస్తామని ఆశచూపినట్టు తేలిందని పోలీసు అధికారి వెల్లడించారు.

ఇప్పుడేం జరుగుతోందంటే :

హైదరాబాద్లోని శంషాబాద్ విమానాశ్రయంలో ఏటా రూ.కోట్ల విలువైన బంగారం కస్టమ్స్ అధికారులకు పట్టుబడుతోంది. తీసుకొచ్చిన వారిని ప్రశ్నిస్తే తమకేం తెలియదంటూ సమాధానమిస్తున్నా నగరంలోని దళారులు గల్ఫ్ దేశాల్లోని ట్రావెల్ ఏజెంట్లతో ఉన్న పరిచయాలతో తక్కువ ధరకు బంగారం కొనుగోలు చేసి ఇక్కడకు తరలిస్తున్నారు. ఇందుకు అవసరమైన ఏజెంట్లను స్థానిక దళారులు ఎంపిక చేసుకుని విదేశాలకు వెళ్లొచ్చేందుకు ప్రయాణ ఖర్చులకు తోడు రోజుకు 3వేల రూపాయలు, సురక్షితంగా బంగారం తీసుకొస్తే రూ.50వేల వరకూ కమీషన్ ఇస్తామని ఆశ చూపుతున్నారు. ఇలా ఏజెంట్లుగా మారే వారిలో ఆటోడ్రైవర్లు, చిరువ్యాపారులు, కూలీలు, యువకులు అధికశాతం ఉంటారని పోలీసులు తెలిపారు.

తనిఖీలు తప్పించి :

హైదరాబాద్ నుంచి విమానంలో గల్ఫ్‌దేశాలకు పంపించి వారి వివరాలను అక్కడి ట్రావెల్ ఏజెంట్లకు చేరవేస్తారు. అక్కడి ముఠా తాము సేకరించిన బంగారాన్ని వివిధ రూపాల్లోకి మార్చి ఏజెంట్లకు ఇచ్చి అక్కడి విమానాశ్రయాల్లో తనిఖీల నుంచి తప్పించి విమానం ఎక్కిస్తారు. తీరా ఇక్కడికి వచ్చాక ఎయిర్‌పోర్టు సమీపంలో దళారులు ముఠా ఏజెంట్ల నుంచి బంగారం స్వాధీనం చేసుకుంటారు. కమీషన్ ముట్టజెప్పి ఇంటి వద్దకు చేర్చుతారు. కాగా, ఏజెంట్లు పట్టుబడినా తమ వివరాలు బయటపడకుండా దళారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటారు.

# ఛావా ఎఫెక్ట్.. ఔరంగజేబు సమాధిపై రచ్చ.. పోలీసు బలగాల మోహరింపు

ముంబై, పలనాడు జ్యోతి . మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో ఉన్న ఔరంగజేబు సమాధిని కూల్చివేయాలనే డిమాండ్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరాఠా భూమిపై దీనికి స్థానం లేదని ఇప్పటికే పలువురు నాయకులు వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే ఔరంగజేబు సమాధిని ధ్వంసం చేసేందుకు కొందరు మూకుమ్మడిగా దాడి చేస్తారనే సమాచారం పోలీసులకు అందింది. ఇలాంటి పరిస్థితులు రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యకు దారి తీస్తాయనే ఉద్దేశంతో సమాధి వద్ద భారీ బలగాలను మోహరించింది ప్రభుత్వం.

ముదిరిన సమాధి వివాదం..

మహారాష్ట్రలో ఔరంగజేబు సమాధి చుట్టూ రాజకీయ, మతపరమైన వివాదాలు ముదిరాయి. ఇప్పటికే ఆ రాష్ట్ర సీఎం సహా పలువురు రాజకీయ నాయకులు సమాధిని కూల్చివేయడమే మంచిదని అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో సమాజ్‌వాదీ పార్టీ నేత అబూ అజ్మీ ఇటీవల ఔరంగజేబు పాలనను ప్రశంసించడంతో పరిస్థితి ఇంకా దిగజారింది. దీంతో, సమాధి భద్రతకు ముప్పు పెరిగింది. ఓ గుంపు సమాధిపై దాడి చేయవచ్చనే సమాచారం నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. అనేక మితవాద సంస్థలు సమాధిని కూల్చివేస్తామని బెదిరించడం వల్ల అక్కడ భారీగా భద్రతా బలగాలను మోహరించారు.

కూల్చివేతకు నేను అనుకూలం: సీఎం ఫడ్నవీస్

ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా ఔరంగజేబు





సమాధిని కూల్చివేయడానికి తాము అనుకూలమని వ్యాఖ్యానించారు. అయితే, కాంగ్రెస్ దీనికి అడ్డుపడుతోందని ఆయన ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పాలనలో ఈ సమాధిని భారత పురావస్తు సంరక్షణ సంస్థ ఆధీనంలోకి అప్పగించడంతో ఇది రక్షిత ప్రదేశంగా మారింది. ఫలితంగా, దీనిని తొలగించడం అంత సులభం కాకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రవేశం నిషేధం..

రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఔరంగజేబు సమాధికి ప్రత్యక్ష ప్రవేశాన్ని తాత్కాలికంగా నిషేధించారు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు సమాధిలోకి నేరుగా ప్రవేశించేందుకు సందర్శకులకు అనుమతి లేదు. ప్రస్తుతం రోడ్లపై ఎటువంటి ఆంక్షలు విధించకపోయినా రాష్ట్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌ను సమాధి వద్ద మోహరించారు. భద్రతా దళాలను ఎవరినీ నేరుగా సమాధిలోకి అనుమతించవద్దని ఆదేశాలు జారీ చేశారు. పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత మాత్రమే సందర్శకులకు అనుమతి ఇస్తున్నారు.

ప్రజల దృష్టి మరల్చేందుకే : ప్రతిపక్షాలు

ప్రతిపక్షాలు మాత్రం మహాయుతి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయి. ప్రజల అసలు సమస్యల నుండి దృష్టి మరల్చేందుకు ఔరంగజేబు వివాదాన్ని ముందుకు తెస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) నేత అంబదాస్ దన్వే ఈ సమాధి నిర్వహణ కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తున్నాయని చెప్పారు. పౌర ఎన్నికల నేపథ్యంలోనే ఈ వివాదాన్ని లేవనెత్తారని కూడా ప్రతిపక్షం ఆరోపిస్తోంది. జల్నా జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యే కళ్యాణ్ కాలే మాట్లాడుతూ, "ఈ సమాధి చాలా ఏళ్లుగా ఇక్కడే ఉంది. కానీ ఇప్పుడు ఎన్నికల కోసం ఈ అంశాన్ని ముందుకు తెచ్చారు," అని అన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే కూడా సమాధిని కూల్చివేయాలనే డిమాండ్‌ను తీవ్రంగా ఖండించారు. "ఒక సమాధి లేకపోయిన మాత్రాన చరిత్ర మారదు. అందువల్ల ప్రభుత్వం దీనిని రక్షించాలి," అని ఆయన అన్నారు.

# లోక్‌సభలో హిందూ ఆలయాల నిధులపై చర్చించిన జనసేన ఎంపీ



న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : హిందూ ఆలయాలపై ప్రభుత్వాల నియంత్రణ గురించి లోక్‌సభలో కాకినాడ జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చర్చించారు. హిందూ ఆలయాలు రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణలో, ఇతర మతాల ప్రార్థనా స్థలాలు స్వతంత్రంగా ఉన్నాయా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న హిందూ ఆలయాల నుంచి వచ్చిన ఆదాయం ఎంత అని నిలదీశారు. ఆలయాల నుంచి వచ్చిన నిధులను ఇతర అవసరాల కోసం ఖర్చు చేశారా అని అడిగారు. ఆలయాలకు స్వతంత్రత కోరుతూ మత సంస్థల నుంచి డిమాండ్లు ఏమైనా వచ్చాయా అని ప్రశ్నించారు. ఈ విషయంపై కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

ఆలయాల పరిరక్షణపై కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఏమన్నారంటే..

దేశవ్యాప్తంగా ఆలయాలతో సహా 3,698 చారిత్రక కట్టడాలు, పురాతన నిర్మాణాలను జాతీయ ప్రాముఖ్యత కలిగిన వాటిగా వర్గీకరించామని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఆర్కియలాజికల్ సైట్స్ అండ్ రిమెయిన్స్ యాక్ట్ 1958 ప్రకారం వాటిని పరిరక్షిస్తున్నామని చెప్పారు. వాటిలో ఆలయాలతో సహా 143 చారిత్రక ప్రదేశాల్లో టికెట్ల ద్వారా ఆర్కియాలిజకల్ సర్వే ఆఫ్ ఇండియా ఆదాయాన్ని గడిస్తోందని అన్నారు. వాటి ద్వారా 2023-24లో రూ. 317.92 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ నిధులను భారత పురావస్తు శాఖ పురాతన కట్టడాల పరిరక్షణకు తప్ప దారిమళ్లించదని స్పష్టం చేశారు. ఆర్కియాలిజకల్ సర్వే ఆఫ్ ఇండియా పరిధిలో ఉన్న ఆలయాలకు స్వతంత్రత కల్పించాలని డిమాండ్ ఏదీ తమ దృష్టికి రాలేదని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

# బిసి రిజర్వేషన్ కోసం మోడీ దగ్గరకు అందరం కలిసి వెళదాం – పిలుపు ఇచ్చిన రేవంత్

హైదరాబాద్, పలనాడు జ్యోతి బీకేసీఆర్‌కు, బీజేపీ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నా.. మనందరం వీలైనంత త్వరగా ప్రధాని నరేంద్ర మోడీ దగ్గరకు వెళ్లి అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసైనా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించుకుందాం' అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇవాళ శాసనసభలో బీసీ బిల్లుపై మాట్లాడిన సీఎం బిల్లుకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐతో పాటు అన్నిరాజకీయ పార్టీలను కలుపుకొని పోతామన్నారు. ఏ వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని చెప్పారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు తాను నాయకత్వం వహిస్తానని ఈ సభా నాయకుడిగా మాటిస్తున్నానన్నారు.

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ చెప్పినట్టు కులగణన చేశాం.. ఫిబ్రవరి 4వ తేదీ 2024 నాడు క్యాబినెట్లో తీర్మానం చేశాం.. మూడు కోట్ల 58 లక్షల మంది సర్వేలో పాల్గొన్నారు.. సర్వేలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు.. 75 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కోరుతూ అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.. బిల్లు ఆమోదానికి



సహకరించిన సభ్యులకు అభినందనలు తెలిపారు ముఖ్యమంత్రి. కలిసి కట్టుగా మనం ఉన్నామని సమాజానికి సంకేతం ఇచ్చాం.. అలాగే, గత ప్రభుత్వం చేసిన ప్రతిపాదన ఉపసంహరించుకున్నామని అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి తెలిపారు.

అయితే, లీగల్ గా ఇబ్బంది అవుతుంది కాబట్టి గత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను ఉపసంహరించుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటి నివేదిక పంపుతున్నాం.. రిజర్వేషన్ పెంచాలని.. బలహీన వర్గాలకు అండగా ఉండాలని మేం ఈ నిర్ణయం తీసుకున్నాం.. అందుకే ఫిబ్రవరి 4న సోషల్ జస్టిస్ డే నిర్వహిస్తున్నాం.. చట్టబద్ధత కోసం ఇవాళ సభలో బిల్లులు ప్రవేశ పెట్టాం.. ఏ వివాదాలకు పోకుండా.. బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. సభా నాయకుడిగా రిజర్వేషన్ సాధనకు నాయకత్వం వహిస్తాను.. కేసీఆర్ కి విజ్ఞప్తి చేస్తున్నాను.. సభకు రండి.. అన్ని రాజకీయ పార్టీలు కలిసి కేంద్ర ప్రభుత్వం దగ్గరికి పోదాం.. చట్టాలు మనకు అనుకూలంగా రాసుకున్నవే.. 42 శాతం రిజర్వేషన్లు అమలు తీసుకొద్దామన్నారు. ప్రధాని దగ్గరికి పోదాం.. వీలైనంత తొందరగా%% ప్రధానినీ అపాయింట్మెంట్ అడుగుతాం.. బీజేపీ ఎమ్మెల్యేలు, కిషన్ రెడ్డి ద్వారా ప్రధాని మోడీ అపాయింట్మెంట్ ఫిక్స్ చేయించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఇక, రాహుల్ గాంధీని కలిసే విషయం మా పీసీసీ తీసుకుంటారు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. సుప్రీం కోర్టు, జనాభా ఎంతో తేల్చకుండా రిజర్వేషన్ ఇవ్వలేమన్నది.. అందుకే తెలంగాణలో సర్వే చేశాం లెక్కలు నూటికి నూరు శాతం కరక్టే.. బలహీన వర్గాలు 56.3 శాతం జనాభా ఉంది.. ఇవాళ తీర్మానం కాదు చట్టం చేశాం.. కామారెడ్డి తీర్మానానికి మేం కట్టుబడి ఉన్నాం.. బీసీలు పాలితులు కాదు పాలకులు అవ్వాలి అని కోరారు. అందుకు మేం కృషి చేస్తున్నాం.. మాకు వచ్చిన నాలుగు ఎమ్మెల్సీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీకి అవకాశం కల్పించామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# కేబినెట్ నుంచి మంత్రులను తొలగిస్తేనేనా..



హైదరాబాద్, పలనాడు జ్యోతి : తనకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారని.. కేబినెట్ నుంచి మంత్రులను తొలగిస్తేనే పట్టు ఉన్నట్లా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అధికారులను తొలగించి.. బదిలీలు చేస్తేనే.. పరిపాలనపై పట్టు సాధించినట్లా అని ప్రతిపక్షాలను ఆయన నిలదీశారు. అన్నింటిని సరిదిద్దుకుంటూ వెళ్లడమే తన విధానమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వంపై అందరికీ నమ్మకం కలిగించడమే తమ లక్ష్యమని ఆయన కుండ బద్దలు కొట్టారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూ.6 వేల కోట్లతో ఈ పథకం చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా 5 లక్షల మంది నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతోందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు సాయంగా ఉంటుందని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో 10 నెలల్లోనే 57,924 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని వివరించారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే ఇన్నీ ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం దేశంలోనే లేదని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డల ఆత్మగౌరవం నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు త్వరలోనే 1.20 కోట్ల చీరలు పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకే.. పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 29,550 పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం.. ఆర్టీసీకి రూ.5,500 కోట్లు చెల్లించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అదే విధంగా రైతులకు రూ.20,617 కోట్ల రుణమాఫీ చేశామని.. బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు సైతం పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణపైనా అసెంబ్లీలో బిల్లు పెట్టామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారా చేసిందన్నారు.

కానీ తాము దుబారా ఖర్చులు తగ్గిస్తూ.. అప్పులు చెల్లిస్తున్నామని చెప్పారు. నిత్యవసర ధరల నియంత్రణలో దేశంలోనే ముందున్నామని చెప్పారు. జీఎస్టీ వసూళ్లలో దేశంలోనే తెలంగాణ ముందుందని గుర్తు చేశారు. ఇక ఇసుక విక్రయంలోనే రోజు వారీ ఆదాయం రూ. 3 కోట్లు పెరిగిందన్నారు. అబద్దాల పునాదులపై తాము ప్రభుత్వాన్ని నడపట్లేదన్నారు. దేశంలోనే ఇప్పటి వరకు ఎక్కడా కులగణన జరగలేదని గుర్తు చేశారు. దేశమంతా కుల గణన జరగాల్సిన అవసరం ఉందని.. దాని ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి నొక్కి చెప్పారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఒకప్పుడు నోటిఫికేషన్ల కోసం రాష్ట్రంలో ధర్నాలు జరిగేవన్నారు. గత పదేళ్లలో ఒక్క గ్రూప్-1 పరీక్ష సైతం నిర్వహించలేదని గుర్తు చేశారు. ఇక రూ.6 వేల కోట్లతో ఇలాంటి పథకాన్ని ఎవరూ ప్రారంభించలేదన్నారు. ఒక్కో నియోజకవర్గంలో 5 వేల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళనతో ఫలితాలు పారదర్శకంగా ఉన్నాయన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం తెర మీదకు తీసుకు వచ్చింది. దాదాపు 5 లక్షల మందికి రూ.6 వేల కోట్ల వరకు రాయితీతో రుణాలు అందిస్తుంది. ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు మంజూరు చేస్తారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో రుణాలు అందజేయనుంది. ఈ పథకంలో దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు ఏప్రిల్ 5వ తేదీ. ఏప్రిల్ 6 నుంచి మే 31 వ తేదీ వరకు దరఖాస్తులను పరిశీలిస్తారు. జూన్ 2 వ తేదీన రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుంది.

# మోడీ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోంది : ఖర్గే



న్యూఢిల్లీ :పలనాడు జ్యోతి: అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గినా.. మోడీ ప్రభుత్వం మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం లేదు. ప్రజల్ని దోచుకుంటోంది అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. చమురు ధరలు తగ్గినప్పటికీ దాని ప్రయోజనాలను మోడీ ప్రభుత్వం ప్రజలకు చేరవేయడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ముడి చమురు ధరలు 42 నెలల కనిష్ట స్థాయికి చేరుకున్నాయని.. పలు మీడియా సంస్థలు వెల్లడించిన నివేదికల్ని ఆయన ఉటంకించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'ముడి చమురు ధరలు నిరంతరం తగ్గుతూనే ఉన్నాయి. అయినప్పటికీ పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం తగ్గట్లేదు. 2014 నుంచి సుమారు 34 శాతం వరకు ముడి చమురు ధరలు తగ్గాయి. పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం రూ. 36 లక్షల కోట్ల పన్ను వసూలు చేసింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఈ దోపిడీ ఎంతకాలం కొనసాగుతుంది' అని ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డిలిమిటేషన్ అంశంపై కూడా ఆయన స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా కేంద్రం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయాలని చూస్తోంది. డిలిమిటేషన్ ద్వారా దక్షిణాదిలో ఎంపీ సీట్ల సంఖ్య తగ్గే వకాశం ఉంది. ఉత్తరాదిలో ఆ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. దాంతో దేశంలో సమన్యాయం లేకుండా పోతుంది. అలాంటివి జరగకుండా సామాజిక సమానత్వం కోసం అందరు కలిసికట్టుగా పోరాడాలని ఖర్గే పిలుపునిచ్చారు.

# అనకాపల్లిపై అణు రాబంధు..

## తెరమీదకు 2000 ఎకరాల భూ సేకరణం

## మరో కొవ్వాడ కథ ఖాయం

## రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం తాయిలం

## ఇప్పటికే పరవాడతో సతమతం

## అణు విద్యుత్తే ఎందుకు? సౌరశక్తితో సాధించలేమా?

## మేధావి వర్గంలో తీవ్ర వ్యతిరేకత



అనకాపల్లి బెల్లం.. మధురాతి మధురం. ఈ బెల్లం ముక్క నోట్లో పడితే ఔరా అని జిహ్వాలూరాల్సిందే. ఇదేం ఖర్మమో.. సాధారణంగా బెల్లం చుట్టూ ఈగలు వాలుతాయి. పోనీలే అని వదిలేసినందుకు.. తాజాగా అనకాపల్లి జనాన్ని పీక్కుతినేందుకు కాలుష్య గద్దలు వాలిపోతున్నాయి. ఇప్పటికే పరవాడలో చేదుమాత్రల తయారీ కేంద్రాలు వెలిసి.. వీలుచిక్కినప్పుడల్లా జనాన్ని చంపేస్తున్నాయి. పరవాడ అంటే.. ప్రాణాలు తోడే పారిశ్రామికవాడగా జనం గుండెలు బాదుకునే స్థితి. కానీ తాజాగా అనకాపల్లిని ధ్వంసం చేయటానికి మరో రాబంధు రెక్కలు రెపరెపలాడిస్తోంది. 2000 ఎకరాల్లో అణు ధార్మిక కేంద్రం రూపంలో వాలిపోతోంది. అనకాపల్లి న్యూక్లియర్ పవర్ ప్లాంట్ పేరిట భూసేకరణకు కేంద్ర ప్రభుత్వం తెగ ఉబలాట పడుతోంది. తాయిలాలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఎరలు వేస్తోంది. శ్రీకాకుళం కొవ్వాడ జనం గతే అనకాపల్లికి దాపరిస్తోందని.. దయచేసి ఈ ప్లాన్ కు అంగీకరించవద్దని మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఈఏఎస్ శర్మ మొత్తుకొంటున్నారు. ఔను.. అణుధార్మిక విద్యుత్తు కేంద్రంతో భారత దేశంలో వెలుగుల పూల వాన కురుస్తుంది కదా.. ఇదే జరిగితే దేశం అభివృద్ధిలో అతివేగంగా దూసుకుపోతుంటే.. ఈ శాపనార్థాలేంటీ? అనే ప్రశ్నలు సర్వసాధారణం. కానీ అణుధార్మిక విద్యుత్తు కేంద్రం (మిగతా 8 లో)

# శాంభవి సహిత స్వయంభూ లింగేశ్వర స్వామికి పూజలు



విడవలూరు( పలనాడు జ్యోతి ) మార్చి 17 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం అన్నా రెడ్డిపాలెం ఎలగాలమ్మ గుంట మధ్య ఉన్న శ్రీ శాంభవి సమేత స్వయంభూ లింగేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించినారు స్వామికి తైలాభిషేకం పాలాభిషేకం పూల అలంకరణతో స్వామి వారికి అభిషేకములు మరియు కార్యక్రమం నిర్వహించడం జరిగింది పూల అలంకరణ అలంకరించడంలో భక్తులకు దర్శనం దర్శించుకుని వాళ్ళ మొక్కులు తీర్చుకున్నారు అనంతరం భక్తుల కు అన్నదానం చేసినారు ఈ కార్యక్రమంలో విడవలూరు కు చెందిన మడపర్తి చరణ్ -వనజమరియు గుంజి శంకర్ - రమ గ్రామస్తులు పాల్గొన్నారు

# అనేమడుగు రైతులు ఆందోళన




కావలి (పలనాడు జ్యోతి) మార్చి 17 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలి రూరల్ మండలం అనే మడుగు పంచాయతీ రైతులు ఆందోళన చేపట్టి ప్రభుత్వం ఎలాంటి సమాచారం లేకుండా, గ్రామసభలు నిర్వహించకుండా కాకినాడ ఇండస్ట్రీకి తమ భూములు ఇచ్చారని ఆర్డీఓ కార్యాలయం ఆవరణంలో సుమారు 100 మందికి పైగా రైతులు ధర్నా కార్యక్రమం చేపట్టారు ఏడాదికి మూడు పంటలు పండే తమ వ్యవసాయ భూములను ప్రభుత్వానికి ఇచ్చే ప్రసక్తే లేదంటూ వారు ఆర్డీఓ వంశీకృష్ణ ను కలిసి వినతి పత్రం అందజేశారు. తమ భూములను బలవంతంగా లాక్కోవాలని చూస్తే ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణ త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని రైతులు తెలిపారు.పార్టీలకు అతీతంగా రైతులు పాల్గొన్నారు

# రాజానగరం ప్రజలకు మెరుగైన వైద్యం

## సీతానగరం సిహెచ్సి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని మంత్రిని కోరిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



సీతానగరం పల్నాడు జ్యోతి మార్చు 17 : రాజానగరం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సీతానగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్సి) నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మంత్రిని కోరారు. అలాగే, రాజానగరం నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ( పిహెచ్సి) ఆధునీకరించి అత్యాధునిక పరికరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని అసెంబ్లీలో మంత్రిని అభ్యర్థించారు. సీహెచ్‌సీ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, తద్వారా సీతానగరం, పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పీహెచ్‌సీలను ఆధునీకరించడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అత్యాధునిక పరికరాలను అందుబాటులో ఉంచడం ద్వారా రోగ నిర్ధారణ, చికిత్స ప్రక్రియలు మరింత మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# పదో తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు



సీతానగరం పల్నాడు జ్యోతి మార్చ్ 17 రాష్ట్రవ్యాప్తంగా: రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాసి, మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు చాలా కీలకం. ఈ పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం ద్వారా విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సుల్లో చేరి, ఉన్నత విద్యను అభ్యసించవచ్చు. పరీక్షలు దగ్గరపడుతున్న తరుణంలో విద్యార్థులు ఒత్తిడికి గురికావడం సహజం. అయితే, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాయడం చాలా ముఖ్యం. పరీక్షలకు వెళ్లే ముందు విద్యార్థులు తమకు అవసరమైన అన్ని వస్తువులను సిద్ధం చేసుకోవాలి. హాల్ టికెట్, పెన్నులు, పెన్సిళ్లు వంటివి మరచిపోకుండా చూసుకోవాలి. పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవడం చాలా ముఖ్యం. ఆలస్యంగా వెళ్లడం వల్ల ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంది. పరీక్ష హాల్లో ప్రశాంతంగా కూర్చొని, ప్రశ్నపత్రాన్ని జాగ్రత్తగా చదవాలి. తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానాలు రాయాలి. సమాధానాలు రాసేటప్పుడు స్పష్టంగా, శుభ్రంగా రాయాలి. తప్పులు లేకుండా చూసుకోవాలి. సమయం సరిపోకపోతే, తెలిసిన ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు రాయాలి. తెలియని ప్రశ్నలకు సమయం వృథా చేయకూడదు. పరీక్ష పూర్తయిన తర్వాత, సమాధాన పత్రాన్ని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి.

పరీక్షలు రాసేటప్పుడు విద్యార్థులు ఈ కింది విషయాలను గుర్తుంచుకోవాలి:

ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాయాలి.

సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.

తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానాలు రాయాలి.

సమాధానాలు స్పష్టంగా, శుభ్రంగా రాయాలి.

సమయం సరిపోకపోతే, తెలిసిన ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు రాయాలి.

పరీక్ష పూర్తయిన తర్వాత, సమాధాన పత్రాన్ని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి.

విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించి, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పలివెల వీరబాబు ఆకాంక్షించారు.

# రాజానగరం యువతకు ఉద్యోగ అవకాశాలు

## పరిశ్రమలు తీసుకురావాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ డిమాండ్



సీతానగరం పల్నాడు జ్యోతి మార్చు 17 రాజానగరం నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకురావాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అసెంబ్లీలో గళమెత్తారు. రాజానగరం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, దీనిని పరిష్కరించడానికి పరిశ్రమల స్థాపన అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. రాజానగరం నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం ఉందని, ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. పరిశ్రమల స్థాపనతో పాటు, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కూడా ఎమ్మెల్యే సూచించారు. ఈ అంశంపై ప్రభుత్వం త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# తెనాలిలో ముగిసిన అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు



తెనాలి( పల్నాడు జ్యోతి) మార్చి 17, అమరావతి కాలనీలో కొలువైన శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానములో అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి.వారం రోజులుగా ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తూ స్వామి అమ్మ వార్లకు విశేష పూజా కార్యక్రమాలు చేస్తున్నారు. చివరి రోజు మహా పూర్ణాహుతి, వసంతోత్సవం ఎంతో వైభవంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సవాల్లో పాల్గొనగా, మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు

# ప్రమాదంలో కొల్లిపర -చివలూరు రోడ్డు.





కొల్లిపర పలనాడు జ్యోతి:కొల్లిపర నుంచి శివలూరు వెళు ్ళ రోడ్డు ప్రమాదాలకు అడ్డాగా మారినది, అత్యధిక సంఖ్యలో అధిక లోడుతో వస్తున్న ట్రాక్టర్లు అతివేగంతో వెళ్లడంతో రోడ్లు ధ్వంసం అయిపోతున్నాయి, అదేవిధంగా రహదారికి ఇరువైపులా ఇసుక కారిపోవడం ద్విచక్ర వాహనదారుల కళ్ళల్లో ఇసుక పడటం వల్ల ఆక్సిడెంట్లకు గురవుట మరియు ప్రాణాలు పోయే అవకాశం ఉన్నది.

కావున ఈ విషయంపై మండల ఇసుక కమిటీ మరియు సంబంధిత అధికారులు స్వస్యత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం -కలెక్టర్ మహేష్ కుమార్






అమలాపురం పలనాడు జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వేసవికాలం సందర్భంగా గత మూడు సంవత్సరముల నుండి సోమవారం సోమవారం గ్రీవెన్స్ కు వచ్చే అర్జీదారులందరికీ చిందాడగరువు ఎంపీటీసీ మోటూరి కనకదుర్గ వెంకటేశ్వర రావు దంపతులు ధన సహాయంతో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం కూడా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ దంపతులు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నీ శాంతి, డిఆర్ఓ , ఏవో విశ్వేశ్వరరావు వివిధ శాఖల అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి దినపత్రిక టిడిపికి అనుకూలమైన పత్రికలో మెయిన్ పేపర్లో వేయించ గలిగే సత్తా లోకల్ నాయకులకు ఉందా????

## ఆమ్ ఆద్మీ పార్టీ జోన్ సి కోఆర్డినేటర్ నేతి మహేశ్వర రావు



కందుకూరు పలనాడు జ్యోతి మార్చి 17:- రామాయపట్నం పోర్టు కాంట్రాక్టర్ ని డబ్బులు అడిగారు అని ఆంధ్రజ్యోతి మొదటి పేజీలో వచ్చిన శీర్షిక మీద వివరణ ఇవ్వాల్సిన పరిస్థితులలో వివరణ ఇవ్వకుండా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్థానిక నాయకత్వం మీద మాట్లాడిన విధానం పై ఆమ్ ఆద్మీ పార్టీ జోన్ సి కోఆర్డినేటర్ నేతి మహేశ్వర రావు మీడియా సమావేశం నిర్వహించి నేతి మహేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి లాంటి టిడిపి అనుకూల పత్రికలో మొదటి పేజీలో వార్త వేపించగలిగిన స్థాయిలో స్థానిక నాయకత్వం ఉన్నట్లు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడడం చూస్తుంటె అసలు అంశాన్ని పక్క త్రోవ పట్టించినట్లు ఉంది అని అన్నారు . టీడీపీ ఆత్మ లాంటి ఆంధ్రజ్యోతిలో మొదటి పేజీలో వార్త రావడం అది కూడా ఒక ఎమ్మెల్యే మీద అవినీతి అరాచకం అన్నట్లు వార్తను ప్రచురించిన విధానాన్ని చూస్తే పార్టీ అధినాయకత్వమే పేపర్ ద్వారా మాట్లాడించింది అనడంలో సందేహం లేదు. ఇక్కడ మేము టిడిపి అధినాయకత్వాన్ని అడుగుతున్నది ఆంధ్రజ్యోతి పేపర్లో వచ్చిన శీర్షిక తప్పు అయితే ఖండించాలి లేదా వాస్తవ పరిస్థితులు ఉంటే ఎమ్మెల్యేని మందలించడం లేదా సస్పెండ్ చేయాలి ఇవేవీ చేయకుండా మౌనంగా ఉండడం అంటే మొత్తం వ్యవహారం పార్టీ అధినాయకత్వం కనుసనల్లోనే జరిగిందని భావించాల్సిన అవసరం ఉంది అన్నారు. నవ యుగ సంస్థ కూడా ఈ ఆరోపణలలో వాస్తవాలు ఉంటే ఆధారాలతో బయటపెట్టాలి లేనిపక్షంలో మీడియా ముందుకు వచ్చి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది అని అన్నారు . అభివృద్ధి చెందాలి అంటే రైతులను మెప్పించి ఒప్పించి భూ సేకరణ చేసే విధానం ఉండాలి రైతులను కూడా అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి రైతులకు ఉన్న అసైన్ భూములను కూడా అమరావతి తరహాలో పరిగణలోకి తీసుకొని పరిహారం ఇవ్వాలి గత ప్రభుత్వంలో ఏమీ జరగలేదు కాబట్టి ఒక రైతు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది అలాగే చాలామంది రైతులు ఇప్పటికీ ఆందోళన చేస్తున్న పరిస్థితులు రామాయపట్నం రైతుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించే తత్వం ఉంటేనే కొత్తగా రాబోయే బిపిసియల్ సంస్థకు భూసేకరణ సాధ్యమవుతుంది అలా కాకుండా రైతులు భూమితో పెట్టుబడి పెట్టే విధానం రైతులను భయపెట్టి భూమిని లాక్కొనే విధానం ఉంటే భూసేకరణ ప్రక్రియ క్లిష్టతరంగా మారి బిపిసియల్ లాంటి ప్రాజెక్ట్ ఇబ్బందుల్లో పడే పరిస్థితులు వస్తే కందుకూర అభివృద్ధికి ఇలాంటి ఆరోపణలు అవరోధంగా మారుతాయి అని అన్నారు. నవయుగ సంస్థ ఈ అంశం మీద వివరణ ఇవ్వకపోతే టిడిపి అధినాయకత్వంతో ఉన్న సంబంధాలతో స్థానిక నాయకత్వాన్ని భయపెట్టి రైతులు సమస్యల మీద మాట్లాడే పరిస్థితి లేకుండా చేయాలన్న కుట్రలో భాగంగానే ఆంధ్రజ్యోతి పేపర్ లో ప్రథమ శీర్షికలో వచ్చేలా చేశారు అని కందుకూరు ప్రాంత అన్ని పార్టీల స్థానిక నాయకత్వం భావిస్తుంది అని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ గా వెనుకబడిన కందుకూరు ప్రాంత అభివృద్ధిని కాంక్షిస్తూ ఆ అభివృద్ధిలో మా రైతులను కూడా భాగస్వామ్యం చేసే విధానంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది అని ప్రస్తుత ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాము అలా జరగని పక్షంలో రైతులు పక్షాన నిలబడి రైతులకు న్యాయం జరిగే వరకూ అండగా ఆమ్ ఆద్మీ పార్టీ ఉంటుంది అని అన్నారు.

# క్యాన్సర్ ను ముందుగా గుర్తించడమే చికిత్సకు సరైన మార్గం. కాంటినెంటల్ హాస్పిటల్ ఎండి డాక్టర్ గురు ఎన్ రెడ్డి.




శేరిలింగంపల్లి (మార్చ్ 17)పల్నాడు జ్యోతి శేరిలింగంపల్లి : క్యాన్సర్ ను ముందుస్తుగా గుర్తించడమే చికిత్సకు సరైన మార్గమని కాంటినెంటల్ హాస్పిటల్ ఎండి డాక్టర్ గురు ఎన్ రెడ్డి అన్నారు. సోమవారం క్యాన్సర్ వ్యాధి నివారణ గుర్తించే మార్గాలపై ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ తదితర అంశాలపై జరిగిన సెమినార్లో పాల్గొని ఆయన ప్రసంగించారు. గత సంవత్సరం భారతదేశంలో మొట్టమొదటిసారిగా "కాంటినెంటల్ సెంటర్ ఫర్ ఎర్లీ డిటెక్షన్ ఆఫ్ క్యాన్సర్ అండ్ ట్రీట్‌మెంట్" ను స్థాపించామని, ఈ సంవత్సరం రొమ్ము క్యాన్సర్లు, ఊపిరితిత్తుల క్యాన్సర్లు, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌ల ప్రారంభ క్యాన్సర్ నిర్ధారణ కోసం ఇమేజింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను" స్థాపించామని ఆయన తెలిపారు. కాంటినెంటల్ హాస్పిటల్స్‌లో తాజా సాంకేతికతలను కలిగి ఉన్న మా రేడియాలజిస్టులు అల్ ఇంటిగ్రేషన్‌ను అమలు చేయడంలో మా ఐటీ సిబ్బందితో పాటు శిక్షణ పొందారు మరియు ఇప్పటికే 1500 మందికి పైగా రోగులు క్యాన్సర్‌ల కోసం ఈ అల్ ఆధారిత ఇమేజింగ్ పరీక్షలను ఉపయోగించినట్లు తెలిపారు. ప్రజలు వ్యాధి వచ్చిన వెంటనే భయపడాల్సిన అవసరం లేదని సరైన ట్రీట్మెంట్ తీసుకోవడం ద్వారా ఎలాంటి వ్యాధినైనా నయం చేయొచ్చని ఆయన తెలిపారు.

ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# కందుకూరు తహసీల్దార్ గా లావణ్య భాధ్యతలు



కందుకూరు పలనాడు జ్యోతి మార్చి 17 :- కందుకూరు మండలం తహసీల్దార్ గా వి.లావణ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. కందుకూరు తహసీల్దార్ గా పని చేసిన ఇక్బాల్ ను సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవోగా బదిలీ చేస్తూ ఆస్థానంలో లావణ్యను నియమిస్తూ కొద్ది రోజుల క్రితం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో లావణ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఉలవపాడు మండలం తహసిల్దార్ గా చేసిన అనుభవం ఉంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయడం జరుగుతుందన్నారు. రైతులు కు రెవెన్యూ సంబంధించిన ఏ సమస్యనైనా కార్యాలయానికి వస్తే వాటిని పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.

# మార్చి 18న విద్యుత్ డిఈ కార్యాలయం వద్ద నిరసన



కందుకూరు పలనాడు జ్యోతి మార్చి 17:- ఈనెల 18వ తేదీ మంగళవారం కందుకూరు పట్టణంలోని విద్యుత్ డిఈ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. స్థానిక కోటారెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు తీసుకువచ్చి మాకు ఉపాధి లేకుండా చేస్తుందని వారు తెలిపారు. రీడర్స్ గా ఇంతకాలం సేవ చేసిన మాకు సంబంధిత విద్యుత్ కార్యాలయంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని లేనియెడల మా పోరాటం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. మా సమస్యల పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాము పలుమార్లు మా న్యాయమైన కోరికను తీర్చటంలో ప్రభుత్వం వెనకంజ వేయటం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. ఏప్రిల్ 1.వ తేదీన విజయవాడలో సమ్మెబాట పడుతున్నామని అప్పటివరకు విడతల వారీగా మా ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేము కోరిన న్యాయమైన డిమాండ్లను పునరాలోచించి పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనందమోహన్, ఏఐటీయూసీ అనుబంధ ఏపీ విద్యుత్ మీటర్స్ రీడర్స్ యూనియన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాల్యాద్రి, కందుకూరు పట్టణ కోశాధికారి జే రాము, రీడర్స్ యూనియన్ సభ్యులు ఏ.నరేష్, డి. సురేష్ లు పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఇంటర్ కు అడ్మిషన్లు ప్రారంభం




కందుకూరు పల్నాడు జ్యోతి మార్చి 17:- కందుకూరు పట్టణంలోని కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియేట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్స్ జరుగుతున్నవి అర్హత కలిగిన అభ్యర్థులు అప్లై చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ స్వాతి తెలిపారు. ఈ సందర్భంగా మేము మాట్లాడుతూ కందుకూరు కేజీబీవీలో ఎంపీసీ గ్రూప్ 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ద్వితీయ సంవత్సరం 12 సీట్లు ఖాళీ ఉన్నాయని చేరదలసిన వాళ్ళు 9666092091 నెంబర్ కి ఫోన్ ద్వారా గాని, చేయాలని, కాలేజీ దగ్గరకు వచ్చి సంప్రదించాలని తెలిపారు

# విద్యుత్ బిల్లుల భారంపై గగ్గోలు

అనకాపల్లి :పలనాడు జ్యోతి: వినియోగం కంటే అదనంగా వస్తున్న అధిక విద్యుత్ ఛార్జీల భారంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు వినియోగదారులు సిపిఎం బృందం వద్ద తమగోడు వెల్లబోసుకున్నారు. ఆదివారం సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా అనకాపల్లి గవరపాలెంలో ఇంటింటా పర్యటించి, సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎక్కువమంది ప్రజలు విద్యుత్ బిల్లులు బాగా ఎక్కువ వస్తున్నాయ వాపోయారు. మున్సిపాలిటీ కుళాయి కనెక్షన్ ఉన్నప్పటికీ నీరు రావడంలేదని, దీ ఎన్ని మార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా వచ్చి పరిశీలన చేసి వెళ్లారే తప్ప, సమస్య పరిష్కారం చెయ్యలేదన్నారు. ఇప్పటికీ తామంతా మున్సిపల్ వాటర్ టాక్స్ కడుతున్నామని, అయినప్పటికీ నీరు రాలేదని ఆందోళన వెలిబుచ్చారు. కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు కొణతాల త్రినాధ్ ,కాళ్ల తేలయ్య బాబు, పెంటకోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ హెూప్ హెల్పింగ్ ఫౌండేషన్ చే ఆర్థిక సాయం



మలికిపురం పలనాడు జ్యోతి మార్చి 17 :గత జనవరి నెలాఖరున కరెంట్ షాక్ ప్రమాదంతో రెండు చేతులు కోల్పోయిన రావి వెంకటేశ్వరరావు (పడమటి పాలెం, మలికిపురం మండలం, అంబేద్కర్ కోనసీమ జిల్లా) కు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవలు అందిస్తున్న ఫ్రెండ్స్ హెూప్ హెల్పింగ్ ఫౌండేషన్ వారు వైద్యం నిమిత్తం 10,000 రూపాయలు నెలవారీ కిరాణా సరుకులు (2500 రూపాయలు) అందించారు.. బాధిత కుటుంబం కోలుకునేంతవరకు ఒక సంవత్సరం పాటు నెలనెలా 2500 రూపాయలు విలువైన కిరాణా సరుకులు అందిస్తామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం వచ్చిన వారు బాధితుని పరిస్థితి చూసి చలించిపోయి తమవంతు సహాయం అందించారు..వారిలో అడబాల ఏఎన్ఆర్ డాక్టర్స్ కేశనపల్లి) 2,500 రూపాయలు,మంగెన శేష సాయికృష్ణ లక్కవరం 2,500 రూపాయలు,పాటబళ్ళ సూరిబాబు రామేశ్వరం 1,000 రూపాయలు,పాటబళ్ళ శ్రీనివాస్ రామేశ్వరం 1000 రూపాయలు అందించారు..ఈ కార్యక్రమంలోమంగెన మురళీకృష్ణ,అడబాల నరసింహారావు,బండారు శ్రీనివాసరావు , డాక్టర్ రాంబాబు,వాంద్రపు రాము, ఇంజేటి రఘు, పాటబళ్ళ సూరిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.. మానవతా మూర్తులు సంస్థ అధ్యక్షుడు బోనం రాజు మాట్లాడుతూ బాధిత కుటుంబ పరిస్థితి తెలిపిన వెంటనే సహాయం అందించిన ఫ్రెండ్ హెూప్ హెల్పింగ్ ఫౌండేషన్ అధ్యక్షుడు కలిశెట్టి శ్రీనివాస్ కు ఇతర దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు....

# కోకో గిట్టుబాటు ధర కావాలంటే నాణ్యత పెంచాలి

## - జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ



అమలాపురం పలనాడు జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి తోటలలో అంతర పంట గా ప్రోత్సహించాలన్న జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు కోకో గింజలకు మంచి గిట్టుబాటు ధరలు పొందాలంటే ఉత్పత్తుల నాణ్యతను పెంచాలని అందుకు యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యాన అధికారి బి వి రమణ సోమవారం ఒక ప్రకటన ద్వారా కోకో రైతులకు పిలుపునిచ్చారు.కోకో ఏడాది పొడవు నా కాపు ఉన్నప్పటికీ మార్చి నుంచి మే నెలాఖ రు వరకు మూడు నెలల పాటు మంచి దిగుబడిని ఇస్తుందన్నారు.ఈ సమయంలో వచ్చిన గింజలు అధిక నాణ్యత కలిగి ఉంటాయన్నారు.కోకో గింజలకు జాతీయంగా, అంతర్జాతీయ మంచి డిమాండు ఉందన్నారు. వాతావరణ పరిస్థితులు, అనుకూలించక మార్కెట్ ఒడుదొడుకుల కారణంగా 2024లో కిలో నాణ్యమై న కోకో గింజలను రూ. 950 నుంచి రూ. 1,000 వరకు కొనుగోలు చేశారన్నారు.నేడు ధర రూ. 550 నుంచి రూ.650 ఉందన్నారు.పసుపు చార వచ్చిన లేదా పక్వానికి వచ్చిన కాయలను పదునైన కత్తితో తొడిమ చెట్టుకు వుండునట్లు పూ వెత్తకు హాని కలుగకుండా కోయవలెనని,కోసిన కాయలను 2 నుండి 3 రోజులు నిల్వచేసిన తర్వాత పగులగొట్టి గింజలు తీయాలని,కాయలను కర్ర ముక్కతో మధ్యభాగంలో బద్దలు కొట్టి, గింజలను గుజ్జుతో సహా వేరుచేయాలన్నారు. కాయ మధ్య భాగంలో ఉన్న కాడను, తొక్కను పులియ బెట్టడానికి ముందు తొలగించాలని. కోకోలో ప్రతి సంవత్సరం రెండు కాపులు అంటే సెప్టెంబరు-జనవరి, ఏప్రిల్-జూన్ ల లో లభిస్తాయన్నారు.

కోకో ప్రాసెసింగ్:

పులియబెట్టుట: గింజలు చుట్టూ వున్న గుజ్జును తొలగించడానికి, మంచి సువాసన,రుచిని కలిగించడానికి, గింజలలో అమ్లతను 5.5కు తీసుకురావడానికి, వగరును, చేదును తగ్గించడానికి ,గింజలో మొలకను చంపడానికి మరియు చుట్టూ వున్న వల్చని తొక్కని తొలగించడానికి పులియ బెట్టుట చాలా అవసరమన్నారు.వీటిలో ముఖ్యంగా పెట్టె పద్ధతి, ట్రే పద్ధతి, బుట్ట పద్ధతి ద్వారా కోకో గింజలను పులియబెట్ట వచ్చునన్నారు..పెట్టె పద్ధతి: 60 సెం.మీ. ఐ 60 సెం.మీ. ఐ 45 సెం.మీ. సైజు కర్రలతో చేసిన పెట్టెలు అవసరం.కారిన గుజ్జు పోవడానికి, గాలి తగలడా నికి పెట్టె క్రింద రీపర్ బద్దలుతడి గింజలను పెట్టెలో దగ్గరగా అమర్చి అరటి ఆకులతో గాని (లేదా) గోనె సంచులతో గాని కప్పాలని,24 గంటల తరువాత వేరే పెట్టెలోకి మార్చేటప్పుడు గింజలను మళ్ళీ కల పాలని,సమానంగా పులవడానికి సరియైన ఉష్ణోగ్రత, తేమ, గాలి ఉండేలా చూడడం ఎంతో అవసరమని, పెట్టెలో 48 గంటల తరువాత ఉష్ణోగ్రత 42-48 వరకు పెరుగుతుందన్నారు. పులియబెట్టిన 72 గంటల తరువాత గింజలను వేరే పెట్టెలోకి మార్చాలని ఈ విధంగా పులియడానికి 6 రోజులు అవసరమన్నారు..బుట్ట పద్ధతి: తడిగింజ పరిమా ణం తక్కువగా ఉన్నప్పు డు వెదురు లేదా కేను బుట్టలను పులియబెట్టడానికి వాడవచ్చునన్నారు. వెదురుబుట్ట లోపలి అంచులను అరటి ఆకుల తో కప్పాలని,బుట్ట అడుగుభాగం మాత్రం ఆకుల తో కప్పకూడదని,బుట్టను గింజలతో నింపి అరటి ఆకులతో కప్పాలని,దాని పైన కొద్ది బరువును వుంచాలని, బుట్టను నేలకు తగలకుండా కొంచెం ఎత్తైన ప్రదేశంలో ఉంచడం వలన గింజ లకున్న గుజ్జు సులభ ముగా బుట్ట అడుగు భాగము నుండి కారిపోతుందని,తరువాత బుట్టను గోనె సంచితో కప్పాలన్నారు. గింజలను 3వ, 5వ రోజున కలిపి, గోనె సంచితో కప్పాలని. ఆరు రోజులలో వులి యడం పూర్తవుతుందన్నారు.

ఎండలో ఎండ పెట్టుట:

పులియబెట్టిన గింజలను పల్చగా సిమెంటు గచ్చు మీద గాని, వెదురు చాప మీద గాని 5 - 6 రోజుల వరకు ఎండబెట్టాలన్నారు.మధ్యలో గింజలను కలియబెడుతూ ఉండా లని,ఎండిన గింజలలో తేమ 67 శాతం మాత్రమే ఉండేలా చూసుకోవాల న్నారు.కృత్రిమంగా ఎండబెట్టుట: వర్షాకా లంలో గింజలను ఎండ బెట్టటానికి "విద్యుత్తు ఓవెన్స్" చాలా ఉప యోగపడతాయని,72 నుండి 96 గంటలలో గింజలు ఎండటం పూర్తవుతుందన్నారు.నెమ్మ దిగా తక్కువ ఉష్ణోగ్రత వద్ద గింజలు ఎండటం వలన నాణ్యత బాగుం టుందన్నారు.. ఓవెన్లో గింజలను 50-55 వద్ద 8-10 గంటలు మాత్రమే మొదటి 2 రోజులు ఎండ బెట్టాలని. తర్వాత 60లీ వద్ద రోజంతా ఎండబెట్ట వచ్చునన్నారు.ఈ విధంగా 72 నుండి 96 గంటలలో ఎండడం పూర్తవుతుందన్నారు గింజల గ్రేడింగ్ మరియు నిల్వచేయడం: ఎండబెట్టిన గింజలనుంచి తప్పలు, ముక్కలు, ముడుచుకు పోయిన గింజలు మరియు రాళ్ళు తీసివేసి పాలిథీన్ లైనింగ్ (150-200 గేజు) కలిగిన గోనె సంచులలో నిల్వచే సుకోవాలన్నారు.ఈ సంచులను ఎత్తైన అరు గుల మీద ఉంచాలన్నా రు.

# రోడ్ ను ఆనుకుని అత్యంత ప్రమాదం గా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నిర్లక్ష్యం







అల్లవరం మండలం యెంట్రుకోన 17.03.2025 పల్నాడు జ్యోతి న్యూస్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఆఫీస్ కి గ్రామస్తులు వెళ్లి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఏ ఈ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ పట్టించుకోవడం లేదు అందుబాటులో లేని ఏ ఈ. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నిర్లక్ష్యం కారణం గా ఏ సమయం లో అయినా ప్రమాదం జరిగే అవకాశం ఉంది గోడి లో ప్రమాదం జరిగి చిన్నారి లాస్య చేయి పోగొట్టుకుంది. ఇలా పునరావృతం అవ్వితే ఏ ఈ మరియు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ బాధ్యత వహించాలి అని యెంట్రుకోన యాటి వారుపాలెం గ్రామస్తులు తెలియపరుస్తున్నారు

# నాటు సారా రహిత జిల్లాగా అధికారులు కృషి చేయాలి





అమలాపురం, పలనాడు జ్యోతి మార్చి 17,:నాటు సారా నిర్మూలనే లక్ష్యంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ప్రొహిబిషన్-ఎక్సైజ్ శాఖ ముద్రించిన నవోదయం 2.0 గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నాటు సారా తాగడం మూలంగా ఎంతోమంది చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారని,దీనివల్ల కుటుంబాలు చిన్నాభిన్నమై సామాజికంగా ఆర్థికంగా వీధిన పడుతున్నాయన్నారు.దీన్ని గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటు సంపూర్ణ నిర్మూలన ధ్యేయంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు.నవోదయం 2.0 కార్యక్రమాల ద్వారా నాటు సారా దుష్ఫలితాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, నాటు సారాకు బానిసలు అయిన వారికి పునరావాసం కల్పించడం, నాటు సారా అమ్మకమే వృత్తిగా జీవించే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని తెలిపారు. నాటు సారా అపరిశుభ్రమైన వాతావరణంలో, అశాస్త్రీయమైన పద్ధతులతో అనుభవం లేని వ్యక్తులచే తయారు చేయబడుతుందని.. ఇటువంటి నాటు సారాను తాగితే చనిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. జిల్లాలో ఎవరైనా నాటు సారా తయారుచేసినా, రవాణా చేసినా,నిల్వచేసినా, అమ్మకాలు జరిపినా చట్టరీత్యా నేరమని ప్రొహిబిషన్ చట్టం ప్రకారం 8 సంవత్సరాల జైలు శిక్ష, ఐదు లక్షల రూపాయల వరకు జరిమానా విధించబడునని కలెక్టర్ హెచ్చరించారు.నాటు సారా తయారీకి అవసరమైన ముడి పదార్థాలైన బెల్లం, నవసార మొదలైన వాటిని సరఫరా చేయడం కూడా చట్టరీత్యా నేరమన్నారు.జిల్లాలోని పౌరులందరికీ అవగాహన కల్పించి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దే విధంగా అధికారులందరూ కృషి కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎవరైనా నాటు సారా విక్రయిస్తున్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కి సమాచారం అందివ్వాలని జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఈ కె యస్ యస్ కె డి వి ప్రసాద్ తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

అనంతరం నాటు సారా రైతు సమాజం దిశగా జిల్లాని తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుదామంటూ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, జిల్లా అటవీ అధికారి ఎంవి ప్రసాద్ రావు, ఏ ఈ ఎస్ జి అమరబాబు, అమలాపురం, రాజోలు, రామచంద్రపురం, కొత్తపేట ఎక్సైజ్ సీఐలు వి. సత్యనారాయణ,కే.వీరబాబు ,పి శ్రీనివాసులు,కే.కాత్యాయని ఎల్ చిరంజీవి, రెవెన్యూ పోలీస్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు కలాం ప్రకాశం సేవలు అద్భుతం

## - బహుమతుల ప్రధానోత్సవంలో వక్తలు






ఒంగోలు :పలనాడు జ్యోతి: ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఇందిరా ప్రియదర్శిని కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు కలాం ప్రకాశం వారు నిర్వహించిన వకృత్వ పోటీల్లో విజేతలకు సోమవారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి క్లబ్ ఫౌండర్ డాక్టర్ షాకీర్ సభాధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యురాలు డాక్టర్ సమీరా, విశిష్ట అతిథిగా కళాశాల డైరెక్టర్ బి మహేష్, ప్రత్యేక అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే నటరాజ్ కుమార్, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కళాశాల గెస్ట్ ఫ్యాకల్టీ సుంకర సాయిబాబా, రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ మహంకాళి వెంకట శేషయ్య లు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ బత్తిన మహేష్ మాట్లాడుతూ న్యాయ కళాశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు కలాం ప్రకాశం సభ్యులను అభినందించారు. విద్యార్థులు కూడా ఇలాంటి అవకాశాలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ సమీరా మాట్లాడుతూ ఈ కామర్స్ అమ్మకాల ద్వారా జరిగే మోసాలను అరికట్టటానికి వినియోగదారుల హక్కుల చట్టం 2019 ప్రకారం క్రొత్త నిబంధనలు ప్రవేశపెట్టారని తెలిపారు మరియు వినియోగదారుల హక్కుల గురించి విస్తృత అవగాహన మరియు ప్రచారం చేయడం న్యాయ కళాశాల విద్యార్థులు గా తమ బాధ్యత అని కూడా తెలిపారు. వినియోగదారుల మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన మేలుకో వినియోగదారుడా మేలుకో, ఈ జాగృతి ఆప్ మరియు జాగృతి డాష్ బోర్డ్ ఆప్ గురించి వివరించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి డి. లోహిత మరియు పి పూజ మాధురి లు రెండో బహుమతి ఎన్. వంశీకృష్ణ మూడో బహుమతి ఎం. సురేష్ కృష్ణ మరియు ఆర్. నితిన్ రాజ్ రెడ్డి లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ చిట్టిబాబు, క్లబ్ ట్రెజరర్ దాసరి కరుణాకర్, ముజీబ్ మరియు కళాశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సై జంపాని కుమార్ ని కలిసిన న్యాయవాది



కావలి పలనాడు జ్యోతిదగదర్తి మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్సై జంపాని కుమార్ ని కలిసిన న్యాయవాది బహుజన ప్రజా సంఘం అధ్యక్షులు ఇర్ల వెంకటరమణయ్య సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నూతన చట్టాలపై మరియు వాహనదారులకు హెల్మెట్ ధరించడం మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీదారులకు సత్వర న్యాయం అందిస్తున్న ఎస్ఐ గారికి ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో కాపు నాయకుడు అమిరిశెట్టి కొండలరావు పాల్గొన్నారు

RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
మంగళవారం.18.03.2025

# జనసేన నాయకులు చేతుల మీదుగా నిత్యవసర వస్తువులు పంపిణీ



అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 17: మండలంలోని ఈదరపల్లి లో,,కొన్ని నెలల క్రితం భర్త చనిపోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఒక మహిళ కష్టాలు శ్రీరామ్ ద్వారా తెలుసుకున్న సూరపురెడ్డి సురేష్ , జనసేన నాయకులు దంగేటి శ్రీహరి ,అబ్బాయి హర్షిత్ పుట్టినరోజు సందర్భంగా, శ్రీహరి దంపతులు సహకారంతో నెలకి సరిపడా నిత్యవసర వస్తువులు జనసేన నాయకులు చేతుల మీదుగా సోమవారం ఇవ్వటం జరిగింది. దీనికి ఆమె బాబును దీవిస్తూ, శ్రీహరి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పుట్టినరోజు సందర్భంగా వస్త్ర దానం అన్నదానం కార్యక్రమం



కొడవలూరు (పలనాడు జ్యోతి) మార్చి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం మండలం కొడవలూరు లో పంచాయతీ మణికంఠ స్వామి అయ్యప్ప స్వామి జన్మదిన సందర్భంగా అలాగే లక్ష్మీదేవి పుట్టినరోజు శుభ సందర్భంగా ఈరోజు అయ్యప్ప స్వామికి లక్ష్మీదేవికి పూజలు చేయడం జరిగింది వస్త్ర దానం చేయడం జరిగింది అలాగే అన్నప్రసాదానంలో చేయడం జరిగింది వస్తదానం దాత లక్కాకుల హర్షవర్ధన్ పుట్టినరోజు ప సందర్భంగా పేదలకు వస్త్ర దానం చేయడం జరిగింది పై కార్యక్రమంలో పాల్గొన్న గురు స్వాములు కొప్పాల నాగేశ్వరరావు మన్యం సుబ్బారావు కోవూరు వెంకీ నక్క రమణయ్య మన్యం సుకుమార్ భక్తి పాటలు నీలిశెట్టి జిన్ని పత్తిపాటి శివ కలపల శ్రీనివాసులు మరియు మణికంఠ సేవా సమాజం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ గా ధ్రువీకరణ పత్రం అందుకున్న బీద రవిచంద్ర.



నెల్లూరు (పలనాడు జ్యోతి) మార్చి 17 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యుల కోటాలో శాసనమండలి సభ్యులు గా నామినేషన్ దాఖలు చేసిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర గెలుపు ఏకగ్రీవం అయినట్లు ధృవీకరిస్తూ శాసన మండలి ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి వనితా రాణి అసెంబ్లీ నందు డిక్లరేషన్ (ధ్రువీకరణ పత్రం) ఫాం ను బీద కు అందజేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, మంత్రి వర్యులు నారా లోకేష్ కి, రాష్ట్ర ప్రభుత్వ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు బీద తో పాటు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ , ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు , ఉమ్మడి నెల్లూరు జిల్లా శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ గార్లు ఉన్నారు.

# జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణిని కలిసిన కొండ్రెడ్డి



నెల్లూరు (పలనాడు జ్యోతి) మార్చి 17 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు లో నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ని నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు సోమవారం జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణిని జిల్లా పార్టీ కార్యాలయంలో కలిసి పలు అంశాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఎంఎస్ఎమ్ఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, జిల్లా వైసీపీ ముస్లిం మైనారిటీ సెల్ నాయకులు షేక్ మొయినుద్దీన్ తదితరులు ఉన్నారు.

# అఖిలభారత మహా సంఘం స్టేట్ జనరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కౌశిక ప్రసాద్.



అమరావతి పలనాడు జ్యోతి అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇంద్రకంటి ప్రసాద శర్మ అధ్యక్షతన గుంటూరులో జరిగిన సమావేశంలో స్టేట్ జనరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అమరావతి పట్టణ పురోహితులు కౌశిక ప్రసాద్ పదవి బాధ్యతలు స్వీకరించుట జరిగినది. రాష్ట్ర టీచర్స్ వింగ్ అధ్యక్షులుగా భువనగిరి సాయిబాబు జిల్లా సలహాదారుగా శంకరమంచి శ్రీనివాస్ బాధ్యతలను స్వీకరించడం జరిగినది. అదేవిధంగా డాక్టర్సు, లాయర్స్, ఇంజనీర్స్ వింగ్ అధ్యక్షులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు, న్యాయవాది జూపూడి రంగరాజు , డాక్టర్ భోగరాజు విజయభాస్కర్ పలువురు పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కు కలెక్టర్ అభినందన



బాపట్ల జిల్లా బ్యూరో ఇన్ ఛార్జ్, పలనాడు జ్యోతి, మార్చి 17 బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి బాపట్ల తాసిల్దార్ సలీమాను అభినందించారు. 50 మంది సభ్యులను రెడ్ క్రాస్ సొసైటీలోకి శాశ్వత సభ్యులుగా చేర్పించిన బాపట్ల తహసిల్దార్ సలీమాను అభినందించడం విశేషం. అంతేకాకుండా రెడ్ క్రాస్ సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సలీమాకు సూచించారు.

# పి -4 సర్వే లో 100 శాతం సాధించిన అల్లవరం మండలం

## ఎంపీడీఓ బి కృష్ణ మోహన్ ను సిబ్బందిని అభినందించిన అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు

అల్లవరం మండలం 17.03.2025 పల్నాడు జ్యోతి న్యూస్ రాష్ట్రం లో నిర్వహిస్తున్న పి -4 సర్వే లో నేడు అల్లవరం మండలంలోని 23 సచివాలయం లు లో కలిపి మొత్తం 19805 కు 19805 సర్వే పూర్తి చేయడం ద్వారా రాష్ట్రం లోను, జిల్లాలోనూ కూడా 100% సాధించిన మొదటి మండలం గా నిలిచింది. ఉత్తమ ఫలితం సాధించిన ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, సిబ్బందిని అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు జిల్లా నోడల్ అధికారి ఎస్టీ వి రాజేశ్వర రావు అభినందించారు



DISTRICT : DR.B.R.AMBEDKAR KONASEEMA ×   MANDAL : ALLAVARAM-R ×

| SNo | Secretariat | Total households shortlisted | Total households surveyed | % of households surveyed |
|---|---|---|---|---|
| 1 | ALLAVARAM1 | 928 | 928 | 100 |
| 2 | ALLAVARAM2 | 1016 | 1016 | 100 |
| 3 | BENDAMURLANKA | 1490 | 1490 | 100 |
| 4 | BODASAKURRU1 | 853 | 853 | 100 |
| 5 | BODASAKURRU2 | 905 | 905 | 100 |
| 6 | D.RAVULAPALEM | 705 | 705 | 100 |
| 7 | DEVAGUPTAM | 1280 | 1280 | 100 |
| 8 | GODI | 760 | 760 | 100 |
| 9 | GODILANKA | 521 | 521 | 100 |
| 10 | GODITIPPA | 519 | 519 | 100 |
| 11 | GUDALA | 918 | 918 | 100 |
| 12 | GUNDIPUDI | 1000 | 1000 | 100 |
| 13 | KODURUPADU | 920 | 920 | 100 |
| 14 | KOMARAGIRIPATNAM1 | 1032 | 1032 | 100 |
| 15 | KOMARAGIRIPATNAM2 | 1082 | 1082 | 100 |
| 16 | KOMARAGIRIPATNAM3 | 967 | 967 | 100 |
| 17 | MOGALLAMURU | 808 | 808 | 100 |
| 18 | S.PALLIPALEM | 560 | 560 | 100 |
| 19 | TADIKONA | 459 | 459 | 100 |
| 20 | THUMMALAPALLI | 599 | 599 | 100 |
| 21 | THURPULANKA | 853 | 853 | 100 |
| 22 | VODALAREVU | 976 | 976 | 100 |
| 23 | YENTRUKONA | 654 | 654 | 100 |
| Total | | 19805 | 19805 | 100.00 |

# వైయస్ జగన్ తెనాలి రాక.. భారీ ర్యాలీ



తెనాలి( పల్నాడు జ్యోతి) మార్చి17, వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేడు తెనాలి వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు భారీగా ర్యాలీ నిర్వహించారు. తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబతిని శివకుమార్, పెద్ద కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ఈ సాయంత్రం హాజరయ్యారు. అంతకు ముందు వి ఎస్ ఆర్ అండ్ ఎన్ వి ఆర్ కాలేజీ నుంచి ఏ ఎస్ ఎన్ ఇంజనీరింగ్ కాలేజీ వరకు అభిమానులు జగన్ కు భారీ ర్యాలీతో స్వాగతం పలికారు.

# గ్రామాల్లో ఆరోగ్యం పై అవగాహన వివిధ వ్యాధులకు చికిత్సలు



బైరెడ్డిపల్లి (చిత్తూరు) :పలనాడు జ్యోతి: మండలంలోని తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న మురారిపల్లిలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం జరిగినది. డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు 104 సద్వినియోగం చేసుకోవాలని అన్ని జబ్బులకు ఈ ప్రోగ్రాంలో చూడడం జరుగు తుంది అని 18 సం" దాటిన ప్రతివొక్కరు " ముందస్తుక్యాన్సర్ ఎన్ సి డి స్క్రీ నింగ్ పరీక్షలు చేయించుకోవాలి అని వివరించారు. అలాగె హెచ్.ఈ. కాంతమ్మ మాట్లాడుతూ రెండు వారలకు మించిన దగ్గు,జ్వరం ఉన్నాయడల గల్ల పరీక్షలు చేయించుకోవాలి శరీరంలో స్పర్షలేని మచ్చలు ఉన్నయెడల డాక్టరు దగ్గర చూపించు కోవాలని తగిన సూచనలు సలహాలు తీసుకోవాలి రానున్న వేసవికాలం ని దఅష్టిలో ఉంచుకొని ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా అవసరమని అలాగే ప్రతి గర్భవతి మిపరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిపుణులైన డాక్టర్లచె కాన్పులు నిర్వహించబడును

# మొదటి పేజీ తరువాయి

## భారత్ దెబ్బకు పాకిస్థాన్ విలవిల- ఏకంగా రూ. 740 కోట్లు లాస్! -

దాదాపు 85 మిలియన్ డాలర్లు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఇది పీసీబీకి కోలుకోలేని దెబ్బ అనే చెప్పుకోవాలి.

ఫీజులు కట్?

పీసీబీ ఇంతటి భారీ నష్టాన్ని పూడ్చుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఆటగాళ్ల ఫీజుల్లో కోత విధించాలని డిసైడ్ అయ్యిందట. ఆటగాళ్ల మ్యాచ్ ఫీజును రూ.40 వేల నుంచి రూ.10 వేలకు పీసీబీ ఎలాంటి అధికారిక సమాచారం లేకుండా తగ్గించినట్లు అక్కడి మీడియా పేర్కొంది. అలాగే ఆటగాళ్లకు 5 స్టార్ హోటల్ వసతులను కూడా తగ్గించి, ఎకానమీ హోటళ్లతో సర్దుకోవాలని బోర్డు సూచించినట్లు సమాచారం.

అన్నీ చేదు అనుభవాలే

దాదాపు 29ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్కు ఆతిథ్య హక్కులు దక్కించుకుంటే స్వదేశంలో పాక్ ఆడింది ఒక్క మ్యాచ్ మాత్రమే. అందులోనూ పాకిస్థాన్ ఓడింది. హైబ్రిడ్ మోడల్ వల్ల భారత్తో మ్యాచ్ దుబాయ్లో ఆడగా, బంగ్లాదేశ్తో జరగాల్సిన మూడో మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. దీంతో ఒక్క విజయం సాధించకుండానే పాక్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

ఫైనల్ కూడా పోయే

హైబ్రిడ్ మోడల్లో జరిగిన ఈ టోర్నీలో భారత్ ఫైనల్కు అర్హత సాధించడం వల్ల తుదిపోరు పాకిస్థాన్ నుంచి తరలిపోయింది. టీమ్ఇండియా ఫైనల్కు వెళ్లడం వల్ల కరాచీలో జరగాల్సిన ఈ మ్యాచ్ దుబాయ్కు షిఫ్ట్ అయ్యింది. ఇది కూడా పీసీబీ నష్టం కలిగించింది.

# అంతర్వేది శ్రీ నృసింహుని దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం...





సఖినేటిపల్లి పలనాడు జ్యోతి, మార్చ్ 17: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంను దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి కుటుంబ సమేతలై శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు శ్రీనివాస కిరణ్ ఆధ్వర్యంలో ఆలయ సాంప్రదాయ ప్రకారం పూర్ణ కుంభంతో స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక దర్శనం, విశేష పూజలు నిర్వహించినారు. అనంతరం రాజ్యలక్ష్మి అమ్మవారి కుకంపూజ, సుదర్శన హోమం పూజలు చేసినారు. వేద పండితుల తో వేధాశీర్వాదం అందించారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ శ్రీ రాజా కలిదిండి కుమార రామ గోపాల రాజా బహుదూర్ నూతన వస్త్రాలు అందించగా, డి సి రమేష్ బాబు, అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందించారు. ఇంజనీర్స్ తో కోనేరు చిత్రపటం ను పరిశీలించారు. మీడియా మిత్రులతో మంత్రి మాట్లాడుతూ అంతర్వేది ఆలయ ప్రాంగణాన్ని భక్తులకు మరింత అనుకూలంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో పారిశుధ్యం, రోడ్లు, తాగునీరు, వసతిగృహాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వామివారి రథానికి సంబంధించి చేపట్టిన పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు.

భక్తుల రద్దీ దృష్ట్యా అదనపు సిబ్బంది నియామకాన్ని పరిశీలించాలని, అధికారులకు సూచించారు. శివాలయం మెచ్చింగ్ గ్రాంట్ సమకూర్చాలని, తరువాత విట్లో పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రామలింగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ అమ్మవారికి వెండి కిరీటం అందజేత



ఆలమూరు (కోనసీమ) : పలనాడు జ్యోతి: మండలంలోని పెదపళ్ళ గ్రామదేవత పోలేరమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన జాస్తి వంశీకులు వెండి కిరీటాన్ని అందజేశారు. రూ. 2.7 లక్షలు విలువైన వెండితో రూపొందించిన ఈ కిరీటాన్ని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి విగ్రహానికి అలంకరింపచేశారు. కీ. శే జాస్తి సుబ్బన్న, లక్ష్మి నరసమ్మ, సూరన్న, సత్యవతి, శ్రీరాములు సూరమ్మ దంపతులు, వారసులు అందరూ కలిసి ఈ కిరీటాన్ని తయారు చేయించారు. దీంతో వెండి కిరీటాన్ని బహూకరించడానికి ప్రత్యేక కఅషి చేసిన దాత జాస్తి భాస్కరరావుకు జనసేన నాయకులు, చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు, రైతు ఉత్తమ సేవ అవార్డు గ్రహీత గారపాటి శ్రీనివాస్ చౌదరి, జాస్తి కుటుంబ సభ్యులను అభినందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాస్తి భాస్కరరావు, వీర్రాజు, దాసరి శారదాదేవి, జాస్తి వెంకటేశ్వరరావు, జాస్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



అమరావతి :పలనాడు జ్యోతి: రాజధాని నిర్మాణ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, సిఐటియు రాజధాని నేతలు సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబును కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం బాబూరావు మాట్లాడుతూ.. ఏపీ రాజధాని అమరావతిలోని అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం, హైకోర్టు, రాజధాని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ ఉన్న ఫిబ్రవరి నెల జీతాన్ని వెంటనే చెల్లించాలని కమిషనర్ను కోరారు. రాజధాని అమరావతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం.. రాజధానిలో పని చేస్తున్న కార్మికుల బ్రతుకులను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మార్చి 17వ తేదీ వచ్చినా ఇప్పటివరకు అసెంబ్లీ, సచివాలయం, రాజధాని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించకపోతే కుటుంబాలను ఎలా గడుస్తాయి..?అని ప్రశ్నించారు. రాజధాని కార్మికులకు ఏ రోజు జీతాలు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రమంతా పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికులకు 21 వేల రూపాయలు జీతం ఇస్తూ.. రాజధాని అమరావతి, అసెంబ్లీలో, సచివాలయం, హైకోర్టు, గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు మాత్రం రూ. 12,000 మాత్రమే చెల్లిస్తున్నారని, ఏమిటి వివక్షత అని బాబురావు ప్రశ్నించారు? ఇస్తున్న అరకొర జీతం కూడా ఏ నెలకు ఆ నెల సక్రమంగా చెల్లించకుండా కార్మికుల కుటుంబాలను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. సచివాలయంలో, రాజధాని గ్రామాల్లో కార్మికుల సంఖ్య తగ్గిపోవడంతో ఉన్న కార్మికులపై పని భారం పడి కార్మికుల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజధానిలోని పేదలకు ఇచ్చే సామాజిక పెన్షన్ను గత ప్రభుత్వం 4,000 మంది కార్మికులకు నిలిపివేసిందని, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిపివేసిన పెన్షన్ను పునరుద్ధరిస్తామని చెప్పి, ఇప్పటికి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కావస్తున్నా, నిలిపివేసిన సామాజిక పెన్షన్ కార్మికులకు ప్రభుత్వం పునరుద్ధరించలేదన్నారు. రాజధాని కార్మికులకు సామాజిక పెన్షన్ ఇవ్వరు? జీతాలు తక్కువ ఇస్తూ ఎక్కువ పని చేపిస్తారు, జీతాలు పెంచరు.. జీతాలు ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి ఏర్పడితే రాజధానిలోని అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు ,రాజధాని గ్రామాలలో పనిచేస్తున్న కార్మికులు ఏ విధంగా బతుకుతారు..? అనిప్రశ్నించారు. రాజధానిలో 50 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లుగా ప్రభుత్వం చెప్పడం సంతోషకరమైనప్పటికీ , ఆ రాజధానిలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు పెంచేందుకు, కార్మికులకు సక్రమంగా జీతాలు ఇచ్చేందుకు ప్రభుత్వం వద్ద నిధులు లేవా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సిఆర్డిఏ అధికారులు స్పందించి రాజధానిలోని అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు, గ్రామాల్లో పనిచేస్తున్న కార్మికులకు 21 వేల రూపాయలకు జీతం పెంచాలని,ప్రతి నెల జీతాలు సక్రమంగా చెల్లించాలని, కార్మికులకు నిలిపివేసిన రాజధాని సామాజిక పెన్షన్ పునరుద్ధరించాలని బాబురావు, నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. రవి, ఎం. భాగ్యరాజు కార్మిక సంఘం నాయకులు బుజ్జి, శ్రీలత, చిట్టిబాబు, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

పలనాడు జ్యోతి
RNI. No. APTEL/2023/86199
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
మంగళవారం.18.03.2025

# రక్తదానం చేసి రక్తదాతలు కావాలి ..

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జేసి రాహుల్ కుమార్ రెడ్డి





భీమవరం పలనాడు జ్యోతి:మార్చి 17. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో త్యాగరాజ భవనంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. జేసి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసి రక్తదాతలు కావాలని, ప్రమాదాల్లో గాయపడిన వారికి అత్యవసర వైద్యసేవలు పొందే వారికి రక్తం ఎంతో అవసరమని, దీన్ని అందరూ గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. యువజన సంఘం అధ్యక్షుడు జూలూరి వెంకటేష్ మాట్లాడుతూ 58 రోజులపాటు ఆమరణ నిరహార దీక్షలు చేసి ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని, ఆయన 125వ జయంతి సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని,

70 మంది రక్తదానం చేశారని అన్నారు. అనంతరం 74 సార్లు రక్తదానం చేసిన సమయమంతుల నాని ని జేసి, సంఘ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో వబిలిశెట్టి వెంకటేశ్వరావు, తటవర్తి బదిరీ నారాయణ, వబిలిశెట్టి కిషోర్, పెరుమళ్ళ శివ, బోండా నిషాంత్, కారుమూరి నితీష్, పులవర్తి కాశీ, బోండా ప్రవీణ్, అక్షింతల ప్రసాద్, కారుమూరి సత్యనారయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు

## అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలి. ఎంఈఓ శ్రీధర్, శ్రీనివాసరెడ్డి



మాచవరం పలనాడు జ్యోతి:మార్చి 17 మాచవరం మండలంలో పదో తరగతి పరీక్షలు సోమవారం నుండి అనగా ఈనెల 17వతేదీ నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులుశ్రీనివాసరావు, శ్రీధర్ ఆదివారం తెలిపారు మాచవరంలో రెండు పరీక్ష కేంద్రాలు జిల్లా పరిషత్ హై స్కూల్ జీకే పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేశామన్నారు. మాచవరం మండలంలోని పిన్నెల్లి పిల్లోట్ల జీవి జీకే హై స్కూల్ మొర్జంపాడు మాచవరం వేమవరం హై స్కూల్ నుండి 487 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారని ఎంఈఓ తెలిపారు ఈ రెండు పరీక్ష కేంద్రాలకు 32 ఇన్విజిలేటర్లు ఇద్దరూ చీఫ్ సూపర్డెంట్లు ఇద్దరు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు విధులు నిర్వహిస్తారు అన్నారు రెండు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన టేబుల్స్ ఏర్పాటు చేశామని మరియు ప్రతి పరీక్ష సెంటర్లో విద్యుత్ లైట్లు ఫ్యాన్లు త్రాగునీరు అందుబాటులో ఉంటామన్నారు విద్యార్థులకు ఆరోగ్యపరమైన సహాయం కొరకు హెల్త్ డిపార్ట్మెంట్ వారిసహకారంతో ఏ నెంబర్ తో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు వివిధ రకాల మందులు అందుబాటులో ఉంచామన్నారు ప్రతివిద్యార్థి వారిగ్రామం నుండి పరీక్షా కేంద్రాలకు రావడానికి పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కోటేశ్వరావు నాయక్ ఆధ్వర్యంలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు అన్నారు పరీక్షా కేంద్రాలకు అరగంట ముందుగానే చేరుకోవాలన్నారు లేకుంటేచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు విద్యార్థులు పరీక్షా కేంద్రాలు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి శ్రీధర్ కోరారు మాస్ షాపింగ్ తావు లేకుండా మాచవరం ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు కూడా నిర్వహిస్తున్నామన్నారు విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షా కేంద్రాలకు దూరంగా ఉండాలన్నారు

# వైభవంగా గ్రామాలపాడు లో పార్వతీ సమేత చెన్న మల్లికార్జున స్వామి విగ్రహా పునప్రతిష్ట కార్యక్రమం

## హాజరైన టీటీడీ బోర్డు చైర్మన్ బి ఆర్ కే నాయుడు ఎంపీ కృష్ణదేవరాయలు ఎమ్మెల్యేలు ఎరపతినేని శ్రీనివాసరావు జూలకంటి బ్రహ్మారెడ్డి. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి



పలనాడు జ్యోతి:మార్చి 17 పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాల పాడు గ్రామంలో పార్వతీ సమేత చెన్న మల్లికార్జున స్వామి వారి విగ్రహం పున ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు నాయకురాలు నాగమ్మ స్వయంగా తన చేతుల మీదుగా నిర్మించిన ఈ శివాలయానికి ఎంతో ప్రసిద్ధి ఉందని తిరిగి ఈ దేవాలయాన్ని టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పున ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ డి ఆర్ కె నాయుడు నాయుడు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలుమాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు హిందూ ధార్మిక సంఘాల నాయకులు గురూజీ శివ స్వామి ఇంకా పలువురు పీఠాధిపతులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ఎన్నో ప్రసిద్ధి చెందిన దేవాలయాలు ఉన్నాయని పలనాడు ప్రాంతాన్ని టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దుతామని అన్నారు పల్నాడుకు ఒక చరిత్ర ఉందని పౌరుషాలకు పురిటిగడ్డ ఈ పల్నాడు అని ఈ పల్నాడులో పుట్టిన ఎంతోమంది మహనీయులు ఎన్నో త్యాగాలకు చేశారని ఆయన అన్నారు. పల్నాడు లోని ప్రసిద్ధి చెందిన దేవాలయాలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు కోరారు అలాగే 11 శతాబ్దంలో నాయకురాలు నాగమ్మ నిర్మించిన ఈ శివాలయాన్ని తిరిగి పునప్రతిష్టించటం ఎంతో విశేషం అన్నారు ఈ ప్రతిష్ట కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా తెలియజేసే విధంగా కృషి చేయాలి అన్నారు అలాగే ఈ దేవాలయానికి గాలిగోపురం తో పాటు అన్ని నిర్మాణాలకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు అలాగే నిర్మాణ అభివృద్ధికి టిటిడి బోర్డు నుండి ప్రత్యేక నిధులు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి ఈ దేవాలయానికి కావలసిన నిధులపై ఎంపీ ఎమ్మెల్యేలు అలాగే ఎమ్మెల్సీలు అందరూ కలిసి అడిగి అభివృద్ధి కృషి చేద్దాం అన్నారు పలనాడు ప్రాంతంలో మాచవరం మండలం మొర్జంపాడుబుగ్గ మల్లేశ్వర స్వామి దైద అమరలింగేశ్వర స్వామి గుత్తికొండ బిలం మాచర్ల చెన్నకేశవ దేవాలయం నరసరావుపేట కోటప్పకొండ ఎన్నో ప్రసిద్ధి చెందిన దేవాలయాలు పల్నాడు లో ఉన్నాయి వీటన్నింటిని కాపాడుకొని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు ఇంకా పలువురు పీఠాధిపతులు ఈ కార్యక్రమంలో పలనాడు చరిత్ర గురించి తెలియజేశారు ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు

# పొట్టి శ్రీరాములు కి ఘనంగా నివాళులర్పించిన గజ్జల...



సత్తెనపల్లి పలనాడు జ్యోతి:మార్చి 17 భాష ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు ఆంధ్ర రాష్ట్ర అవతరణ సాధించుట కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయులు త్యాగశీలి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ కార్యాలయంలో శ్రీరాములు

చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పార్టీ అనుబంధ విభాగాల స్టేట్, జిల్లా,మండల, గ్రామ, వార్డ్ నాయకులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములుకు ఘన నివాళు లర్పించిన కలెక్టరేట్ సిబ్బంది .



భీమవరం పలనాడు జ్యోతి:మార్చి 17 అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి కలెక్టరేట్ ఏవో రాజశేఖర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జి గణపతిరావు, ఏ ఎస్ డబ్ల్యూ కె. వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల అధికారులు, సిబ్బంది తదితరులు శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# కేంద్ర మంత్రి ని పరామర్శించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ, జెసి



భీమవరం పలనాడు జ్యోతి:మార్చి 17 కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మకు జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డిలు పరామర్శించారు ... కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ న్యూఢిల్లీలో ఇటీవల అనుకోని ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడిన విషయం తెలిసినదే. ఆదివారం స్థానిక కేంద్రమంత్రి స్వగృహానికి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డిలు స్వయంగా వెళ్లి కేంద్రమంత్రిని కలిసి పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని, గాయాలు నుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# నాగిరెడ్డికి డొక్కా సీతమ్మ జాతీయ పురస్కారం...



పొన్నూరు పలనాడు జ్యోతి:మార్చి 17 మదర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు మున్నంగి నాగిరెడ్డికి డొక్కా సీతమ్మ జాతీయ పురస్కార అవార్డు లభించింది మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు టి ఉమా శంకర్ రావు ఆధ్వర్యంలో పొన్నూరు కిరాణా మర్చంట్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో నాగిరెడ్డికి అవార్డులు ప్రధాన చేశారు ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ప్రముఖ కవి రచయిత కళా సేవకులు గంగా రంగశెట్టి రమేష్ సభను నడిపించారు ముఖ్యఅతిథిగా ఉద్యోగి రాజకీయ విశ్లేషకులు గౌరవనీయులు చందు సాంబశివరావు అలాగే స్థానిక నాయకులు పార్వతీ నాయుడు తదితరులు పాల్గొన్నారు సభాధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ మీ అందరికీ ఒక చోట చేర్చి ప్రథమ ప్రముఖ వ్యక్తి పేరుతో అవార్డులు ఇవ్వడం మన పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ వారు అభినందనీయులని అలాగే అవార్డు తీసుకున్న ప్రతి ఒక్కరూ మరింత సేవలు మెరుగుపరుస్తూ సమాజంలో మంచి పేరు సంపాదించాలని కోరారు అతిథిగా విచ్చేసిన చందు సాంబశివరావు సమాజ సేవ చేయడం అందరికీ సాధ్యం కాదని అందరిలో కొందరికే సాధ్యమవుతుందని అలాంటి కార్యక్రమానికి మీరందరూ మీ మీ పరిధిలో కృషి చేస్తున్నందుకు అభినందిస్తున్నానని అలాగే తిరుమల శెట్టి ఉమా శంకర్ రావు ఎంతమంది సేవకులను ఒక చోటకు చేర్చి వారి తొమ్మిదవ వార్షికోత్సవంలో అందరినీ భాగస్వాములు చేసి మీ అందరికీ ప్రముఖుల పేర్ల మీద అవార్డులు ఇవ్వడం చాలా గొప్ప విషయం అని సమాజ సేవకులను గుర్తించడంతోపాటు వారినివారిని గౌరవించి సత్కరించి సన్మానించి ట్రాఫిక్కులతో పాటు గౌరవించడం ఆయన సేవ నిరతిని తెలియజేస్తుందని అలాగే అందరూ ఈ సమాజంలో మీ సేవలు ఈ కార్యక్రమంలో మరింత ఉత్సాహంగా మరింత ఎక్కువగా సేవ కార్యక్రమాలు చేస్తారని ఆకాంక్షిస్తూ నమ్ముతూ అందరికీ కార్యక్రమం ఏర్పాటు చేసిన పెద్దలకు అవార్డు గ్రహీతలకు ఈ కార్యక్రమంలో సహకరించిన పెద్దలు యువకులు అందరికీ మా హృదయపూర్వక అభినందనలు ఆశీస్సులు అని చెప్పారు ఈ సందర్భంగా అవార్డు స్వీకరించిన మున్నంగి నాగిరెడ్డి పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి అతిథులకు అవార్డు గ్రహీతలు అందరకు హృదయపూర్వక అభినందనలు ధన్యవాదాలు తెలియజే స్తారు

# పొట్టి శ్రీరాములు సేవలు ఎనలేనివి



భీమవరం పలనాడు జ్యోతి:మార్చి 17 పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం హౌసింగ్ బోర్డ్ కాలనీలో అభివృద్ధి కమిటీ, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వందన సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రిటైర్డ్ డిపివో అల్లూరి నాగరాజు (విజయనగరం), దేవస్థానం అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, సరిపిడకల రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పొట్టి శ్రీరాములు చేసిన సేవలు గురించి కొనియాడారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, కుక్కల బాలాజీ రాంప్రసాద్, మడిపల్లి చంద్రశేఖర్, కడలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి తీవ్ర హానిచేసే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి



భీమవరం పలనాడు జ్యోతి:మార్చి 17 మనిషి ఆరోగ్యానికి తీవ్ర హానిచేసే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం మన కర్తవ్యమని చైతన్య ఆటో యూనియన్ నాయకులు వీరవల్లి శ్రీనివాస్, పంపిన గోపి, మోగల్లు రమణ అన్నారు. భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆర్టీసి బస్టాండ్ వద్ద ఆటో యూనియన్ నాయకులతో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం అందరి బాధ్యత అని, బట్ట సంచులను వినియోగించాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రజలు పాటించాలన్నారు. అనంతరం ప్లాస్టిక్ రహిత ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో

# భీమవరం మావుళ్లమ్మకి గజమాలతో అలంకరణ



భీమవరం : పలనాడు జ్యోతి:మార్చి 17 భీమవరం శ్రీ శ్రీ మావుళ్లమ్మ అమ్మవారిని ఆదివారం గజమాలతో అలంకరణ చేశారు. ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ పర్యవేక్షణలో ఆలయ ఉప ప్రధానార్చకులు కొడమంచిలి కొప్పేశ్వరరావు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాడేపల్లి గూడెంకు చెందిన సాధనాల జోష్ణవి, వెంకటేశ్వరరావు దుర్గలు గజమాల అందించారు. అనంతరం అమ్మవారికి గజమాలను అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యరపతినేని



మాచవరం పలనాడు జ్యోతి:మార్చి 17. గురజాల నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు కోరారు ఆదివారం ప్రెస్ నోట్ లోమాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొని ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు మీరు చదివి కష్టం ఫలితం రూపంలో వచ్చే పరీక్ష సమయాన్ని గాని సమయాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో పరీక్షలు పూర్తి చేసుకోవాలన్నారు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలపై అధికారులతో మాట్లాడేమన్నారు ప్రతి ఒక్క విద్యార్థి ఒత్తిడి గురికాకుండా పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు

# మత్తు పదార్థాలు విక్రయిస్తున్న మహిళ అరెస్టు

బాపట్ల:పలనాడు జ్యోతి:మార్చి 17యువతను మత్తుకు బానిసలను చేసే విధంగా టాబ్లెట్ల రూపంలో రహస్యంగా మత్తు పదార్థాలను విద్యార్థులకు కార్మికులకు విక్రయిస్తున్న ఓ మహిళను ఎక్సైజ్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. బాపట్ల ఎక్సైజ్ సీఐ పి. గీతిక తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల మండలం మండలం వెదుళ్ళపల్లి లో ఓ మహిళ తన గఅహంలో వైద్యులు నొప్పు లకు వాడే మందు బిళ్ళలను యువతకు అధిక మొత్తంలో విక్రయిస్తూ పట్టుబడింది అన్నారు. ఈ మందులు మత్తు కలిగించేందుకు మాత్రల రూపంలో ఇంజక్షన్ల రూపంలో యువతకు ప్రధానంగా విద్యార్థులకు మత్తులో ముంచేత్తే ఈ మాత్రలను రహస్యంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అన్నారు. వీటిని విక్రయిస్తున్న ఓ మహిళను అదుపులోకి తీసుకుని ఆమె విక్రయిస్తున్న టాబ్లెట్లను స్వాధీనం చేసుకుని జిల్లా డ్రగ్ ఇన్ స్పెక్టర్ కు అప్పగించినట్లు సీఐ గీతిక తెలిపారు. నొప్పులకు వైద్యులు వినియోగించే ఈ మాత్రలు అధిక మోతాదులో ఉపయోగిస్తే మెదడుపై దాని ప్రభావం చూపుతూ శరీరంపై మత్తు ప్రభావంచూపుతోందనిఆమె తెలిపారు. అది గాకమెడికల్ షాపుల్లో విక్రయించే ఈ మాత్రలు 1600 వరకు పెద్ద మొత్తంలో ఆ మహిళ దగ్గర ఉన్నట్లు గుర్తించామన్నారు

# సంపాదకీయం

## ఆత్మగౌరవమా.. లొంగుబాటా?

పీఠమెక్కి రెండు నెలలు కూడా గడవక ముందే కొరడా రాజుగా మారిన డోనాల్డ్ ట్రంప్ తనకు లొంగరు అనుకున్నవారి మీద ఎడాపెడా కొరడా ఝుళిపిస్తున్నాడు. సుంకాలు, ప్రతి సుంకాలు,ఆంక్షలు విధిస్తూ బస్తీమే సవాల్ అంటున్నాడు. తలవంచేట్లు చేసేందుకు బెదిరింపులా, బేరమాడేందుకు వేస్తున్న పాచికలా చివరకు ఏం జరుగుతుంది, ఎలా ముగుస్తుందన్నది ఎవరూ చెప్పలేరు. ప్రతి దేశానికి బలం– బలహీనతలున్నాయి, దానికి అమెరికా మినహాయింపు కాదు గనుక ట్రంపు కూడా తగ్గినా ఆశ్చర్యం లేదు. ప్రతి దేశమూ సర్వసత్తాకమే, ప్రతివారూ తమదైన పద్ధతిలో ఆర్థిక వ్యవస్థలను నడిపిస్తున్నారు. తమ దేశాన్ని మరోసారి అగ్రస్థానంలో నిలుపునంటూ ట్రంప్ ప్రపంచం మీద వీరంగం వేస్తే కుదరదు. రవి అస్తమించని సామ్రాజ్యాధి పతులం అనుకున్న బ్రిటన్ ఏమైంది, ప్రపంచాన్ని చాపలా చుట్టి చంకలో పెట్టుకో వాలనుకున్న హిట్లర్‌కు ఏగతి పట్టిందీ ఎరుకే.

ఒక పోరులో గెలుస్తామా లేదా అన్నది తర్వాత అంశం, ఎదుటివారు దురాక్రమణకు పాల్పడితే ప్రతిఘటించాలా, చేతులు నలుపుకోవాలా అన్నదే సమస్య. వివాదాలు తలెత్తితే ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యుటిఓ), ఐరాస, ప్రపంచ కోర్టులు ఉన్నాయి. ఎలాంటి సంప్రదింపులు, అభిప్రాయాల మార్పిడి లేకుండానే తన బుర్రలో తెల్లవారుజామున పుట్టిన బుద్ధిని బయటపెట్టుకున్నట్లుగా డోనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా సుంకాలు ప్రకటించి చర్చలకు సిద్ధమంటున్నాడు. ఆత్మగౌరవం గల ఏ దేశమూ ఈ దందాను అంగీకరించదు. అందుకే 'మా ఇల్లు మీకెంత దూరమో..మీ ఇల్లూ మాకూ అంతేదూరం' అంటూ వెంటనే స్పందించాల్సిందే. రా! ఎలాంటి యుద్ధం కావాలని కోరుకుంటావో దానికి మేమూ సిద్ధమంటూ తాజాగా చైనా భేరీ మోగించింది. గతంలో ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం, ఇతర మరికొన్ని సమస్యల కారణంగా అక్కడ గతంలో మాదిరి వృద్ధిరేటు లేని మాట నిజం కావచ్చుగాని అది ఏ ఇతర ధనికదేశంతో పోల్చుకున్నా ఎంతో మెరుగైనదే. అది ఎదుర్కొంటున్న సమస్యలను అవకాశంగా తీసుకొని అణగదొక్కుదామని చూస్తే కుదిరేది కాదని తేలిపోయింది. ట్రంపూ అతగాడితో ఊరేగుతున్నవారు, ఉబలాటపడుతున్న వారికీ అర్థమౌ తోందా అంటే లేదనే చెప్పాలి. ఒకవేళ అవగత మైతే పరిణామాలు వేరుగా ఉండేవి. బీజింగ్‌లో జరుగుతున్న పీపుల్స్ కాంగ్రెస్ ఐదుశాతం వృద్ధి రేటు లక్ష్యంగా నిర్ణయించి దానికి అవసరమైన చర్యల గురించి చర్చిస్తున్నది.

దశాబ్దాల తరబడి అమెరికా అడుగుజాడల్లో నడుస్తున్న కెనడాను ఆక్రమించి యాభైఒకటవ రాష్ట్రంగా చేసుకోవాలన్న సంకల్పాన్ని ట్రంప్ పదే పదే ప్రకటిస్తున్నాడు. మరోసారి దాన్ని అవమానకరంగా వెల్లడించాడు. ప్రతి సుంకాలు విధిస్తే మరింతగా పెంచుతామంటూ పెట్టిన సామాజిక మాధ్యమ పోస్టులో కెనడా ప్రధానిని ఉద్దేశించి ఈ విషయాన్ని " కెనడా గవర్నర్ జస్టిన్ ట్రుడేవ్‌కు " వివరించండని కూడా దానిలో సలహా ఇచ్చాడు. అంటే కెనడా తమ రాష్ట్రమని పునరుద్ఘాటించటమే. టిప్‌టాప్‌గా ఉన్నప్పటికీ అతగాడి చర్యలు పిచ్చివాడి పనిగా ఉందంటూ ఒక పత్రిక చేసిన వ్యాఖ్యను ట్రంప్ గురించి ట్రుడేవ్ ఉటంకించాడు, తక్షణమే అమల్లోకి వచ్చే విధంగా ప్రతిసుంకాలను ప్రకటించాడు. అత్యంత సన్నిహితం, భాగస్వామిగా ఉన్న కెనడా మీద వాణిజ్య యుద్ధం ప్రకటించి అదే సమయంలో హంతక నియంత పుతిన్‌ను సంతుష్టీకరించేందుకు పూనుకోవటం మతి ఉండి చేస్తున్న పనులేనా అన్నట్లుగా విరుచుకుపడ్డాడు. అఫ్ కోర్సు ఇదే పెద్ద మనిషి తర్వాత జావగారి పోయినా చేసేదేమీ లేదు, అది వేరే విషయం. చివరికి కెనడాలో అత్యధిక జనాభా గల ఒంటారియో రాష్ట్ర ప్రధాని డగ్ ఫోర్డ్ కూడా ట్రంప్‌ను దుయ్యబట్టాడు. 'మేమిచ్చే విద్యుత్, ఇంధనం మీద ఆధారపడుతూ మమ్మల్ని బాధిస్తారా, మేం తలుచు కుంటే న్యూయార్క్ నగరంలో పదిహేను లక్షల మందికి విద్యుత్ నిలిచిపోతుంది జాగ్రత్త' అన్నాడు. ఇక్కడ సమస్య ఏమిటంటే ఒక కంచంలో తిని ఒక మంచంలో పడుకున్న కెనడియన్లే అలా స్పందిస్తే మన సంగతేమిటి? ఉన్న కార్యక్రమాలన్నీ ఆకస్మికంగా రద్దు చేసుకొని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లి అక్కడి వాణిజ్యమంత్రితో సంప్రదింపులు జరిపినప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోకుండా మరుక్షణమే ట్రంప్ ప్రకటన చేశాడు. తాను ప్రపంచమంతా తిరిగి పోయిన భారత ప్రతిష్టను తిరిగి తెచ్చానని చెప్పిన ప్రధాని నరేంద్రమోడీ నోటి నుంచి ట్రంప్ సుంకాల ప్రకటన మీద గడిచినా ఎలాంటి స్పందన లేదు. ఆత్మగౌరవమా, లొంగుబాటా? ఏమనుకోవాలి? ఫిబ్రవరి రెండవ వారంలో మోడీ అమెరికా పర్యటన జరపటానికి ముందే నమస్కార బాణం వేసినట్లుగా కొన్నింటి మీద పన్నులు తగ్గించి ట్రంప్‌ను ప్రసన్నం చేసుకొనేందుకు చూశారు. వ్రతం చెడ్డా ఫలం దక్కలేదనుకోవాలా ? నూటనలభై కోట్ల మంది జనానికి ఏదో ఒకటి చెప్పాలా వద్దా!

## హుండిల లెక్కింపు కార్యక్రమము






కావలి పలనాడు జ్యోతి శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము కు సంబందించిన హుండిల లెక్కింపు కార్యక్రమము 17.03.2025 వ తేది అనగా సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమము జరిగింది ..హుండీల లెక్కింపు కార్యక్రమము కార్యనిర్వహణాధికారి . రాధాకృష్ణయ్య అధ్వర్యములో లెక్కింపు చేపట్టడమైనది. హుండీ లెక్కింపు పర్యవేక్షణాధికారిగా గ0డవరం గ్రూపు కార్యనిర్వహణాధికారి .ఉమా బాయి హాజరు అయినారు. హుండి లెక్కింపు కార్యక్రమములో దేవస్థానము సిబ్బంది మరియు హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు కావలి బ్రాంచ్ మేనేజర్ . లక్ష్మి నారాయణ మరియు బ్యాంకు సిబ్బందితో పాటు వివిధ సేవా సంస్థ సభ్యులు సైతం పాల్గొన్నారు. పై విషయం గురించి కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ ఈ రోజు హుండీ ఆదాయం రూ.22,14,579 /– వచ్చింది అని బ్రహ్మోత్సవాలు 7 రోజులకు గాను ఈ మొత్తం వచ్చింది అని పోయిన సంవత్సర బ్రహ్మోత్సవములలో రూ.16,39,801/– వచ్చింది అని పోయిన సంవత్సర0 తో పోలిస్తే ఈ సంవత్సరం రూ.5,74,778/– పెచ్చు వచ్చింది అని తెలియజేసారు...

# మనసులో మాట

## చీరకట్టులో అదరగొడుతోంది



సరదా కోసం, పాకెట్ మనీ కోసం నేర్చుకున్న హూలా హూప్ డ్యాన్స్ ఇప్పుడు ఆమెకు కెరీర్ అయింది. ఢిల్లీకి చెందిన 24ఏళ్ల ఇష్నా కుట్టీ ఈ మధ్య చీరకట్టుతో హూప్ డ్యాన్స్ స్టెప్పులేస్తున్న వీడియోను ట్విట్టర్‌లో 'శారీ ఫ్లో' హ్యాష్‌ట్యాగ్ పేరుతో పోస్ట్ చేసింది. 'హూలా హూప్ డ్యాన్స్‌కు ప్రొఫెషనల్ ఆర్ట్‌గా గుర్తింపు తీసుకువస్తాను' అంటున్న ఆమె విశేషాలివి...

"చీరకట్టుకొని హూప్ డ్యాన్స్ చేయడానికి కారణం ఉంది. మనదే శ సంస్కృతిలో ఎంతో వైవిధ్యం ఉంది. ఒక్కో ప్రాంతంలోని మహిళల చీరకట్టు ప్రత్యేకంగా ఉంటుంది. చీరలో డ్యాన్స్ చేయడం సౌకర్యంగా, సంతోషంగా ఉందని చెప్పాలనే ఆలోచనతోనే 'శారీ ఫ్లో' వీడియో చేశాను. ఈ వీడియోను ఇప్పటికే మూడు లక్షల మందికి పైగా చూశారు. నాకు హూప్ డ్యాన్స్ మీద ఇష్టం ఎలా పెరిగిందంటే... నేను యూట్యూబ్‌లో హూప్ డ్యాన్స్ వీడియో ఒకటి చూశాను. పదేళ్ల క్రితం హూప్ డ్యాన్స్ గురించి తెలుసుకున్నా. గత ఆరేళ్లుగా ఈ డ్యాన్స్‌ను సాధన చేస్తున్నా. ఔత్సాహికులకు శిక్షణ ఇస్తున్నా. హూపింగ్‌లో నాకు నచ్చేది ఏమంటే ఎవరైనా తేలిగ్గా నేర్చుకోవచ్చు. ఇంతకుముందు నా జీవితంలో ఒక్కసారి కూడా డ్యాన్స్ చేయలేదు. హూపింగ్ మీద మొదట్లో ఇష్టం ఉండకపోయేది. హూప్ డ్యాన్స్‌ను ఒక హాబీగా, పాకెట్ మనీ కోసం నేర్చుకున్నా. కానీ కొద్దిరోజుల్లోనే హూప్ డ్యాన్స్ మీద ఇష్టం పెరిగింది. ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కాలేజీ నుంచి సైకాలజీ డిగ్రీ చదివిన తరువాత పూర్తిస్థాయిలో హూప్ డ్యాన్స్ మీద దృష్టి పెట్టాను.

ఇందులోనూ రకాలున్నాయిదేశవ్యాప్తంగా పలుచోట్ల నేను హూప్ డ్యాన్స్ వర్క్‌షాప్స్ నిర్వహించాను. 20 నుంచి 30 మంది బ్యాచ్‌గా ఉన్నవాళ్లకు నేర్పించాను. ఇప్పుడు మనదగ్గగర వందల సంఖ్యలో హూప్ డ్యాన్సర్స్ ఉన్నారు. హూపింగ్ అనేది ఒక 'ఫ్లో ఆర్ట్'. డ్యాన్స్‌లో కదా జాజ్, హిప్ హాప్ ఉన్నట్టే ఇందులో జగ్లింగ్, పోయ్ స్పిన్నర్స్, స్లాక్లిన్నింగ్, అక్రో యోగా రకాలున్నాయి. శారీలో హూప్ డ్యాన్స్ ఇంతకుముందు చాలామంది చేసి ఉంటారు. అయితే నాకుంటూ ప్రత్యేకత ఉండాలనే ఆలోచనతో విభిన్న రకాల ఆర్ట్‌ఫామ్స్‌ను చూపించాలనుకున్నా. నాకు చీర కట్టుకోవడం అంటే చాలా ఇష్టం. శారీతో హూప్ డ్యాన్స్ చేయాలనే ఆలోచన అనుకోకుండా వచ్చింది. వెంటనే శారీ ఫ్లో యాష్‌ట్యాగ్‌తో కొన్ని వీడియోలు చేయాలనుకున్నా. 'ఢిల్లీ 6' సినిమాలోని 'జెండా పూల్' పాట వింటూ చీర కట్టుతో హూప్ డ్యాన్స్ చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

హూప్ ఫెస్టివల్స్ నిర్వహిస్తానా శారీ హూప్ డ్యాన్స్ వీడియో వైరల్ అయ్యే సమయా నికి నేను హూప్ ఫ్లో కంపెనీ రిజిస్టర్ చేసే పనిలో ఉన్నా. వచ్చే వారంలో ప్రారంభించాలనే ఆలోచనతో ఉన్నా. హూప్ ఫెస్టివల్స్ నిర్వహి ంచి, హూప్ డ్యాన్సర్లలో జోష్ నింపాల నుకుంటున్నా. హూప్ డ్యాన్స్ ఇంకా చాలామందికి తెలియదు. వారందరికీ తెలిసేలా చేయాలను కుంటున్నా. చాలామంది నన్ను అడుగుతుంటారు 'హూప్ డ్యాన్స్ బాగుంది సరే. ఇంతకీ నువ్వు ఏం చేస్తావు?' అనే వారందరికీ నేనేంటో, నా ప్రత్యేకత ఏంటో తెలిసేలా చేయాలనుకుంటున్నా".

## ఆమెది పోరాట పథం




అమెరికాలో ఇప్పుడంతా ఎన్నికల వేడి... హడావుడి. ఒక పక్క ట్రంప్... బైడెన్ నువ్వా నేనా అంటూ అధ్యక్ష స్థానం కోసం పోటీపడుతుంటే... మరోవైపు ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్)కు పోటీ ఊపందుకుంది. అయితే ఈసారి ఎన్నికలకు ఓ ప్రత్యేకత ఉంది. వర్జీనియా రాష్ట్రం నుంచి తొలిసారి తెలుగింటి మహిళ మంగా అనంతాత్ముల రిపబ్లికన్ల తరుపున బరిలో దిగుతున్నారు. అక్కడ ఆసియన్ల హక్కుల ఉద్యమకారిణిగా సుపరిచితురాలైన ఆమె ఇప్పుడు ప్రచారంలో దూసుకుపోతున్నారు.

సంపన్న కుటుంబం... విలాసవంతమైన జీవితం... అన్నీ వదులుకుని ఆంధ్రా నుంచి అమెరికా వెళ్లారు మంగా అనంతాత్ముల. తెలుగు గడ్డపై పుట్టిన ఆమె... తండ్రి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి కావడంతో దేశమంతా తిరిగారు. చెన్నైలో ప్రాథమిక విద్యనభ్యసించారు. ఆగ్రా విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పట్టా పొందారు.

# ఆయుష్

## వేసవికి సరైన వైద్యం



సోడియం, పొటాషియం, క్లోరైడ్... ఇవి ప్రయోగశాలల్లోనే కాదు. మన శరీరాల్లో కూడా ఉంటాయి. వేసవిలో ఈ ఎలక్ట్రొలైట్లలో ఏర్పడే తరుగు మీద ఓ కన్నేసి ఉంచడంతో పాటు వాడుతున్న మందులు, వాటి మోతాదుల విషయంలో వైద్యులసూచనలనే పరిగణించాలి.

వేసవి వేడిమిని తట్టుకోవాలంటే ఒంట్లో నీళ్లు తగ్గిపోకుండా చూసుకోవడంతో పాటు ఎండ దెబ్బ నుంచి రక్షణ కల్పించే అలవాట్లను అలవరుచుకోవాలి. మరీ ముఖ్యంగా కొవిడ్ నుంచి కోలుకున్నప్పటికీ పూర్తిగా ఆరోగ్యాన్ని పుంజుకోని వాళ్లూ, మధుమేహం, అధిక రక్తపోటు, ఇతరత్రా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వాళ్లు వేసవి ప్రభావానికి గురవకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి.

వాడుతున్న మందులను బట్టి....బ్లడ్ థిన్నర్లు: కొవిడ్ చికిత్సలో భాగంగా రక్తం పలుచబడే మందులు వాడుకున్న వాళ్లు, డీహైడ్రేషన్‌కు గురవకుండా చూసుకోవాలి. అందుకోసం వీలైనంత ఎక్కువగా ద్రవ పదార్థాలు తీసుకుంటూ ఉండాలి.

డయూరిటిక్స్: గుండెజబ్బులు ఉన్నవాళ్లు, హార్ట్ ఫెయిల్యూర్‌కు గురైనవాళ్లకు గుండె మీద భారాన్ని తగ్గించడం కోసం మూత్రం ఎక్కువగా బయటకు వెళ్లిపోయే డయూరిటిక్ మందులు వాడవలసి ఉంటుంది. చమట రూపంలో శరీరం నుంచి ఎక్కువగా ద్రవాలు బయటకు వెళ్లిపోతూ ఉంటాయి. దానికి తోడు ఈ మందుల కారణంగా శరీరంలో నీరు తరిగిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. దాంతో డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశాలు పెరుగుతాయి. కాబట్టి డయూరిటిక్ మందులు వాడుకుంటున్నవాళ్లు వైద్యులను సంప్రతించి తక్కువ మోతాదుతో కూడిన డయూరిటిక్స్‌ను తీసుకోవాలి. అలాగే నీళ్లు ఎక్కువగా తాగుతూ ఉండాలి. మధుమేహులు: రక్తంలో చక్కెర స్థాయిలను నిలకడగా ఉంచే మందుల మోతాదులను జాగ్రత్తగా అనుసరించాలి. క్రమం తప్పక వైద్యులను సంప్రతిస్తూ వాడుతున్న మందుల్లో మోతాదులను మార్చవలసి ఉందేమో వైద్యులను అడిగి తెలుసుకుంటూ ఉండాలి. మూత్రపిండాల సమస్యలు: తీవ్రమైన మూత్రపిండాల సమస్యలు (ఎండ్ స్టేజ్ రీనల్ ఫెయిల్యూర్) ఉన్నవాళ్లు నీళ్లు పరిమితంగా తాగవలసి ఉంటుంది. కానీ వేసవిలో దాహార్తి పెరుగుతుంది కాబట్టి ఈ కోవకు చెందిన వాళ్లు వైద్యుల సూచన మేరకు నీటి పరిమాణాన్ని కొంత పెంచుకోవచ్చు. అలాగే ఎండ సోకకుండా, నీడ పట్టున ఉంటూ, డీహైడ్రేషన్‌కు గురి కాకుండా చూసుకోవాలి.

అదుపులోకొస్తే అలక్ష్యంగాయం తగ్గిన తర్వాత పైపూత మందులు ఆపేసినట్టు చక్కెర, బిపి అదుపులోకొస్తే, మందులు సగానికి తగ్గించవచ్చనీ, లేదా పూర్తిగా ఆపేయవచ్చని చాలా మంది భావిస్తూ ఉంటారు. మరికొందరు యూట్యూబ్ వీడియోలు చూసి, ఇంటర్నెట్‌లో చదివి సొంత వైద్యాన్ని అనుసరిస్తూ ఉంటారు. ఇంకొందరు నెలల తరబడి వైద్య పరీక్షలు చేయించుకోకుండా, ఒకే మందులు కొనసాగిస్తూ ఉంటారు. ఈ ధోరణులన్నీ ఆరోగ్యాన్ని నష్టపరిచేవే! వైద్యులను ప్రతి మూడు నెలలకోసారి క్రమం తప్పక సంప్రతిస్తూ, సూచించిన వైద్య పరీక్షలు చేయించుకుంటూ, సూచించిన మోతాదుల్లో, చెప్పినంత కాలం పాటు మందులను వాడుకోవాలి. అలాగే వేసవికి సంబంధించిన జాగ్రత్తలను కూడా వైద్యులను అడిగి తెలుసుకోవాలి.

విదేశీ నలహాలు స్వదేశంలో...విదేశాల్లో స్థిరపడిన కుటుంబ సభ్యులు అక్కడి వైద్య విధానాలు, మందుల గురించిన సమాచారాన్ని స్వదేశంలో ఉన్న వాళ్లకు ఫోన్ల ద్వారా అందిస్తూ ఉంటారు. కానీ స్థానిక వాతావరణాన్ని బట్టి, పరిస్థితులను బట్టి చేయించుకోవలసిన వరీక్షలు, వాడుకోవలసిన మందుల గురించి స్థానిక వైద్యులే కచ్చితంగా చెప్పగలుగుతారు. అవసరాన్ని బట్టి వైద్యులే మందులను మారుస్తారు, మోతాదులను సరిచేయగలుగుతారు. విదేశాల్లో కొత్తగా అందుబాటులోకి వచ్చిన మందులు, స్వదేశంలో దొరకకపోవచ్చు. చాలా మందికి ఆ మందుల అవసరం కూడా ఉండకపోవచ్చు. అయినప్పటికీ, వాటి గురించి ఇక్కడి వాళ్లకు చెప్పి, వైద్యులను అడిగి ఆ మందులను రాయించుకోమని ఒత్తిడి చేసే విదేశీ కుటుంబసభ్యులు కూడా ఉంటారు. ఇలాంటి ధోరణి వల్ల వ్యాధిగ్రస్థులు కొంత అయోమయానికి, ఆందోళనకు లోనయ్యే ప్రమాదం ఉంటుంది.

టెస్ట్ రిపోర్టులతో తంటాలుపరీక్షా ఫలితాలను చూసుకుని కంగారు పడిపోయే ధోరణి కూడా పెరుగుతోంది. ఉదాహరణకు సోడియం పరిమాణం సాధారణ స్థాయికి మించి 130కి చేరుకుని ఉంటే, దాన్ని తగ్గించే మందులు సూచించమని వైద్యుల మీద ఒత్తిడి తెచ్చేవారూ ఉంటారు. అలాగే ఎరిత్రోమైసిన్ సెడిమెంటేషన్ రేట్ (ఈసఆర్) వయసుతో పాటు పెరుగుతూ ఉంటుంది. ఈ విషయం తెలియని వాళ్లు టెస్టు రిపోర్టులు చూసుకుని కంగారు పడిపోతూ ఉంటారు. 60 ఏళ్ల వయసులో శరీరంలో ఇన్‌ఫెక్షన్ రేటు 30 ఉండడం అనేది సర్వసాధారణం. ల్యాబ్ రిపోర్టుల్లో 0 – 20 నార్మల్ అని రాసి ఉంటే, దాన్ని అన్ని వయసుల వాళ్లూ తమకు వర్తింపచేసుకోకూడదు. టెస్టు రిపోర్టుల ఆధారంగా కాకుండా, వ్యక్తిని బట్టి, ఆరోగ్య స్థితిని బట్టి వైద్యులు చికిత్సను ఎంచుకుంటారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి.

వ్యక్తిని బట్టి వైద్యంపొరుగింటివాళు,, బంధువులు వాడుకుంటున్న మందులతో తమ మందులను సరిపోల్చుకోవడం కూడా సరికాదు.



## సగ్గుబియ్యం-పెరుగు వడలు



కావలసిన పదార్థాలు: పెరుగు రెండు కప్పులు, సగ్గుబియ్యం కప్పు, బియ్యం పిండి కప్పు, పసుపు చెంచా, ఉల్లిపాయలు రెండు, కొత్తిమీర కట్ట, కరివేపాకు రెండు రెమ్మలు, పచ్చిమిర్చి నాలుగు, ఉప్పు తగినంత , జీలకర్ర చిటికెడు

నూనె పావుకేజీ.

తయారుచేయు విధానం: సగ్గుబియ్యాన్ని పెరుగులో రెండు గంటల పాటు నానబెట్టాలి. తరువాత బియ్యం పిండి తీసుకుని నానిన సగ్గు బియ్యాన్ని పిండిలో కలిపి దానిని వడల పిండిలా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో పైన పేర్కొన పదార్థాలన్నింటినీ వేసి బాగా కలపాలి. అనంతరం ఓ బాణలిలో నూనె వేసి కాగిన తరువాత ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న వడల్లా చేసుకుని నూనెలో వేసి ఎర్రగా వేయించి తీసేయాలి. అంతే సగ్గుబియ్యం పెరుగు వడలు నోరూరిస్తూ సిద్ధం అవుతాయి.


## పచ్చి బఠాణీ రాగి రొట్టె

కావలసిన పదార్థాలు: పచ్చిబఠాణి – 1కప్పు, రాగిపిండి – 1 కప్పు, పచ్చిమిర్చి – 2, జీలకర్ర – అర టీ స్పూను, ఇంగువ – చిటికెడు, కొత్తిమీర – గుప్పెడు, పచ్చికొబ్బరి తరుగు – 2 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు – పావు కప్పు, నూనె – వేగించడానికి సరిపడా.

తయారుచేసే విధానం: పచ్చిబఠాణీలు కొద్దిగా ఉడికించి మెదపాలి. లోతైన పాత్రలో మెదిపిన బఠాణితో పాటు రాగిపిండి, జీలకర్ర, ఇంగువ, కొత్తిమీర, పచ్చిమిర్చి, కొబ్బరి, ఉల్లి తరుగు, ఉప్పు వేసి (బఠాణి తడి సరిపోకపోతే కొద్దిగా నీరు వాడి) ముద్దలా కలపాలి. నిమ్మకాయ సైజులో పిండి తీసుకుని ప్లాస్టిక్ పేపర్‌పై సాధ్యమైనంత పలచగా వేళ్లతో వత్తి, పెనంపై నూనె రాసి రెండు వైపులా దోరగా కాల్చుకోవాలి. పెరుగు, నిమ్మకాయ చట్నీ కాంబినేషన్‌తో వేడివేడిగా తింటే రుచిగా ఉంటాయి.

# ఓం అంతర్యామి

## ఉత్తమ దానం



'కేవలం ప్రదర్శన కోసం సంపదను ఖర్చు చేసేవారు, అల్లాహను, అంతిమ దినాన్నీ హృదయపూర్వకంగా విశ్వసించనివారు అల్లాహకు అయిష్టులవుతారు" అని చెబుతోంది దివ్య గ్రంథమైన ఖుర్‌ఆన్. ఈ మాటలతో స్ఫూర్తి చెందిన బనీ ఇస్రాయిల్ వంశంలోని ఒక వ్యక్తి 'సదఖా' (దానం) చెయ్యాలని అనుకున్నాడు. ఒక రోజు రాత్రివేళ అతను ఇంటి నుంచి బయలుదేరాడు. మధ్యలో తనకు కనబడిన ఒక వ్యక్తికి కొంత డబ్బు దానం చేసి, తిరిగి వచ్చాడు.

మర్నాడు ఉదయం అతను బజారుకు వెళ్ళినప్పుడు "ఎవరో ఒక వ్యక్తి దొంగకు దానం చేసి పోయాడట" అని నలుగురూ అనుకుంటూ ఉంటే విన్నాడు. తన దానం నిష్ఫలమయిందని బాధపడ్డాడు. 'అంతా ఆయన (అల్లాహ్) కరుణే' అని సమాధానపడ్డాడు.

రెండవ రోజు రాత్రి అతను ఇంటి నుంచి బయలుదేరుతూ 'ఈ రోజు అర్హత ఉన్నవారికి దానం చెయ్యాలి' అనుకున్నాడు. మధ్యలో ఒక స్త్రీ ఎదురయింది. ఆమెకు కొంత సొమ్ము దానం చేశాడు. మరుసటి రోజు ఉదయం బజారుకు వెళ్ళగా "ఎవరో ఒక వ్యక్తి వేశ్యకు దానం చేశాడట" అని ప్రజలు అనుకోవడం విన్నాడు. తన రెండో దానం కూడా నిష్ఫలం అయిందని చింతించాడు. ఈ సారైన అర్హత ఉన్న బీదవాడికి డబ్బు ఇవ్వాలని అనుకున్నాడు. మూడో రోజు రాత్రి తనకు దారిలో తారసపడిన ఒక వ్యక్తికి దానం చేశాడు. తరువాతి రోజు బజారులో "ఎవరో ఒక వ్యక్తి ధనవంతుడికి దానం చేసి వెళ్ళాడట" అనే జనం మాటలు వినిపించాయి. తన దానం ఒక దొంగకు, వేశ్యకు, ధనవంతుడికి చేరడం వల్ల నిష్ప్రయోజనమైపోయిందని ఆవేదన చెందుతూ అతను నిద్రపోయాడు. అల్లాహ్ అతని స్వప్నంలో కనిపించి ఆ ముగ్గురికీ చేసిన దానం తనకు ప్రీతిపాత్రమయిందని చెప్పాడు.

అతని నుంచి రహస్య దానం స్వీకరించడం వల్ల... దాత ఔన్నత్యాన్ని గుర్తించిన దొంగ మనసులో మార్పు వచ్చింది. ఇంతకాలం తాను చేసిన పాపాలను అతను తలచుకున్నాడు. వాటికి పరిహారంగా అల్లాహకు క్షమాపణ చెప్పుకున్నాడు. అదే విధంగా వేశ్య తన వృత్తిని మానుకొని, సన్మార్గంలో నడుచుకుంది. ధనవంతుడు లోభత్వాన్ని విడిచిపెట్టి, తన సంపదను అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయడానికి సంసిద్ధుడయ్యాడు.

"ఎడమ చేతికి తెలియకుండా కుడి చేతితో చేసే దానమే ఉత్తమదానం" అని అంతిమ దైవ ప్రవక్త మహమ్మద్ అనేవారు. 'దేవుడు తన పేరుతో... నిండు మనసుతో చేసిన దానాన్నే చూస్తాడు కానీ, దానగ్రహీతల అర్హతలను చూడడు. దాత మనసులోని మంచి ఉద్దేశాన్ని దైవం గ్రహించి, పుణ్యఫలాలను వర్షిస్తాడు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
మంగళవారం.18.03.2025

# సమస్యల నిలయాలు.. కాలనీలు



భీమవరం :పలనాడు జ్యోతి: మానవుడు జీవించాలంటే కూడు, గుడ్డ, నీరు కనీస అవసరాలుగా ఉన్నాయి. అయితే ఇవి నేటికీ అందని ద్రాక్షగానే ఉన్నాయి. ప్రభుత్వాలు మారుతున్నా, ప్రజా ప్రతినిధులు ఏలుతున్నా మనిషి జీవన స్థితిగతులు మాత్రం మారడం లేదు. ఫలితంగా పాలకుల నిర్లక్ష్యానికి ఎన్నో నిరుపేద కుటుంబాలు సమస్యలే వారి ఆవాసాలుగా జీవనం సాగిస్తున్నారు. ఎవరికి చెప్పినా.. ఎన్నిసార్లు తిరిగినా.. పట్టించుకునే నాధుడే లేకపోవడంతో బరువెక్కిన గుండెతో కాలం గడుపుతున్న నిరుపేదలకు సిపిఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర భరోసా నింపింది. ఈ నేపథ్యంలో నిరుపేదలు సైకిల్ యాత్ర బృందానికి సమస్యలు ఏకరువు పెట్టి కన్నీరు మున్నీరుగా విలపించారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామంటూ ప్రజా చైతన్య సైకిల్ యాత్ర బృందం మనోధైర్యాన్ని నింపింది. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ అండగా ఉంటామంటూ భరోసానిచ్చింది.జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇళ్లు, ఇళ్ల స్థలాలు, టిడ్కో ఇళ్లు, ఇళ్ల పట్టాల సమస్యలపై ఈ నెల 8 నుంచి 16వ తేదీ వరకూ సిపిఎం జిల్లా వ్యాప్తంగా ప్రజా చైతన్య సైకిల్ యాత్ర చేపట్టింది. పది రోజులపాటు సాగిన ఈ యాత్ర 20 మండలాలు, 6 పట్టణాలు సుమారు 80 గ్రామాల్లో 130 కిలోమీటర్లకు పైగా సాగింది. సైకిల్ యాత్ర దళ నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి.గోపాలన్ సారథ్యంలో మరో 15 మంది నాయకులు బృందంగా ఏర్పడి జిల్లా నలుమూలలు తిరిగి సమస్యలపై అధ్యయనం చేశారు. అడుగడుగునా పేదలు బృందం వద్ద సమస్యలు ఏకరువు పెట్టారు. జిల్లాలో భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం, తణుకులో 20,784 టిడ్కో గృహాలు నిర్మించి ఏళ్లు గడుస్తున్నా కేవలం 8 వేల మందికి మాత్రమే వీటిని అప్పగించారు. అయితే ఇక్కడ నివాసముంటున్న వారు తాము సమస్యలతో సహవాసం చేస్తున్నమంటూ బృందం వద్ద వాపోయారు. తాగునీరు, డ్రెయినేజీ, మరుగుదొడ్లు, స్లాబ్ లీకేజీ, రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు లేక ఇబ్బందులు పడడమే కాకుండా కనీసం బియ్యం అందించే వాహనాలు కూడా రావట్లేదంటూ కంటతడి పెట్టారు. మరి కొంతమంది తమకు గృహాలు కేటాయించకుండానే బ్యాంకు అధికారులు రుణాలు కట్టాలంటూ ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు రూ.500 కోట్లకుపైగా అప్పుల పాలయ్యారని సైకిల్ యాత్ర పర్యనల్‌లో తేలిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సుమారు ఎనిమిదేళ్ల క్రితం నిర్మించుకున్న గృహాలకు బకాయిలు సైతం చెల్లించిన పాపాన పోలేదని ఆందోళన చెందారు. ఎన్నో ఏళ్ల నుంచి ప్రభుత్వ భూముల్లో తినీ తినక ఇల్లు నిర్మించుకుని జీవనం సాగిస్తుంటే కాలుష్యం, అభివృద్ధి పేరుతో అన్యాయంగా ఇళ్లను తొలగిస్తున్నారంటూ పాలకోడేరు, ఆకివీడు, కాళ్ల, ఉండి మండలాల నిరుపేదలు బృందం వద్ద వాపోయారు. వారి సమస్యలను బృందం సభ్యులు వింటూనే సమస్యలపై వ్యక్తిగత దరఖాస్తులు స్వీకరించారు. ప్రధానంగా రేషన్‌కార్డులు, డ్రెయినేజీ, తాగునీరు, రోడ్లు, పెన్షన్లు, శ్మశానవాటిక వంటి సమస్యలను తీసుకొచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గోపాలన్ నిరుపేదల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా పంచాయతీ అధికారి అరుణశ్రీ, నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు, యలమంచిలి తహశీల్దార్, చించినాడ గ్రామ కార్యదర్శులతో ఫోన్ ద్వారా సమస్యలు పరిష్కరించాలని కోరారు. అయితే జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సైకిల్ యాత్ర ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారానికి సిపిఎం ఈ నెల 17న భీమవరం కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా చేపట్టింది. లబ్ధిదారులు నిరుపేదల సమస్యలపై వ్యక్తిగత వినతులు, విజ్ఞాపనలను కలెక్టర్ చదలవాడ నాగరాణికి అందించేందుకు సిద్ధమయ్యారు. ఈ ధర్నాకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం హాజరు కానున్నారు. జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది ధర్నాకు తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఎం పిలుపునిచ్చింది.

మనుషులుగా గుర్తించడం లేదు.. కోనేటి మరియమ్మ, జయంతి కాలనీ, తణుకు నాకు భర్త లేదు. ఇద్దరు పిల్లలు ఉన్నారు. మా నాన్నకు కళ్లు లేవు. వీళ్లని చూసుకుంటూ ఇళ్లల్లో పాచి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. ఉండటానికి కనీసం ఇల్లు లేదు. ఎంతోమందికి సమస్యను చెప్పినా పట్టించుకోలేదు. చచ్చేలోపు అయినా మా బతుకులు మారతాయో లేదో అని భయమేస్తోంది. కనీసం మమ్మల్ని మనుషులుగా కూడా గుర్తించట్లేదు.పట్టా ఇచ్చారు.. స్థలం కేటాయించలేదు ఆకుల రమణ , ఇరగవరం మాకు 2012లో ఇంటి పట్టా ఇచ్చారు. ఇంతవరకూ స్థలం కేటాయించలేదు. అద్దె ఇంట్లో ఉంటున్నాం. అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. దయచేసి మాకు కేటాయించిన స్థలాన్ని చూపిస్తే మేము ఇల్లు కట్టుకుంటాం. పిల్లలతో అనేక ఇబ్బందులు పడుతున్నాం. మా గోడు పట్టించుకుని సమస్య పరిష్కరించాలి. సమస్యలు పట్టించుకోవడం లేదు.. గ్రంధి సోమ అయ్యప్ప, వడలి2019లో 123 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారు. ఇక్కడ నాతో పాటు 40 మందికిపైగా ఇల్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నాం. ఏళ్లు గడుస్తున్నా కనీసం సౌకర్యాలు కల్పించలేదు. రోడ్డు లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడ్డాం. ఎవరూ పట్టించుకోకపోవడంతో తలో రూ.4 వేలు వేసుకొని రోడ్డుపై ఇసుక వేసుకున్నాం. డ్రెయినేజీ లేక వర్షం వస్తే మోకాళ్లలోతు నుంచి నడిచి వెళ్లాల్సి వస్తుంది. తాగునీరు రాకపోవడంతో దూర ప్రాంతం వెళ్లి తాగాల్సి వస్తుంది. పెన్షన్ కోసం ముప్పు తిప్పలు పెడుతున్నారు జనిపల్లి నాగమణి, సిద్ధాంతంగతేడాది నా భర్త ప్రమాదంలో మృతి చెందాడు. ముగ్గురి కుమార్తెలకు పెళ్లిళ్లు చేసి ఒంటరిగా జీవిస్తున్నాను. గతంలో నా భర్తకు పింఛను వచ్చేది. ఆయన చనిపోయిన తర్వాత ఆ ఫించను నాకు ఇవ్వమని అడిగిన ఇవ్వట్లేదు. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఉపయోగం లేకుండా పోయింది. ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదు. నాకు పింఛను ఇప్పించాలని కోరుతున్నాను.పాలకుల నిర్లక్ష్యం నిరుపేదలకు శాపం జెఎన్వి.గోపాలన్, సిపిఎం జిల్లా కార్యదర్శి, భీమవరంపార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య సైకిల్ యాత్రలో జిల్లా ప్రజల సమస్యలపై ఏకరువు పెట్టారు. వారి ఇబ్బందులు వర్ణనాతీతం. ఎన్నో ఏళ్ల నుంచి సమస్యలతో సహవాసం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిపోతున్నా, ప్రజా ప్రతినిధులు వస్తున్నా వారి సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇది అత్యంత దారుణం. స్వతంత్ర దేశంలో బతుకుతున్నామా లేక బ్రిటీష్ కాలంలో ఉన్నామా అనేది అనుమానంగా ఉంది. దీనంతటికీ కారణం పాలకుల నిర్లక్ష్యమే నిరుపేదలకు శాపంగా మారింది. ప్రజల ఓట్లతో గెలిచి వారి సమస్యలను పెడచెవిన పెట్టి వ్యక్తిగత ఆర్థిక స్వలాభం కోసం పాకులాడడం ఎంతవరకూ సమంజసం. సైకిల్ యాత్ర దృష్టికి వచ్చిన ప్రతి సమస్యనూ ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. సమస్యలపై ప్రభుత్వం నుంచి సరైన స్పందన రాకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి పోరుబాటకు సిద్ధమవుతాం.

## 2 పేజీ తరువాయి

# అనకాపల్లిపై అణు రాబంధు..

ఏర్పడితే.. అనకాపల్లి జనం బతుకు బహూ హీనం అని మేధావి వర్గం హెచ్చరిస్తోంది.

అమరావతి, పలనాడు జ్యోతి : ఉత్తరాంధ్ర ప్రజలను మరో అణుధార్మిక విద్యుత్తు కేంద్రం వెంటాడుతోంది. ఇప్పటికే కొవ్వాడ ప్లాంట్ నిర్మాణ ప్రక్రియపై విరుచుకుపడిన ఉత్తరాంధ్ర ప్రజానీకం మరో ఉద్యమానికి సన్నద్ధమయ్యే పరిస్థితులు తప్పటం లేదని మేధావి వర్గం హెచ్చరిస్తోంది. అనకాపల్లి థర్మల్ పవర్ స్టేషన్ కబురు ఉత్తరాంధ్రను కలవరపెడుతోంది. అనకాపల్లిలో 2,800 మెగావాట్ల సామర్థ్యంతో న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టును నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చింది. ఈ బాధ్యతను నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ అప్పగిస్తోంది. ఈ ప్రాంతంలో ఇందుకు కనీసం 2,000 ఎకరాల భూమిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ సమాచారం మీడియాలో హల్ చల్ కావటంతో ఉత్తరాంధ్ర ప్రజానీకం ఉలిక్కిపడింది. తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తోంది.

తెరమీదకు కొవ్వాడ గుణపాఠం

సుమారు పదేళ్ల కింద, శ్రీకాకుళం జిల్లా కొవ్వాడలో 6,000 మెగావాట్ల సామర్థ్యంతో అణుధార్మిక విద్యుత్తు కేంద్రం నిర్మాణ బాధ్యతను న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చేపట్టింది.ఇందుకు సుమారు 2,000 ఎకరాల సస్యశ్యామలమైన వ్యవసాయ భూమిని, రాష్ట్రప్రభుత్వం సహాయంతో సేకరించి, రెండువేల కుటుంబాలను, ముఖ్యంగా సాంప్రదాయ మత్స్యకారులను, నిర్వాసితులు చేసి, నిరుపేద కుటుంబాల జీవితాల్లో భయానక వాతావరణం సృష్టించింది. కానీ ఇక్కడి జనం ఈ ఆ ప్రాజెక్టు పనులకు వ్యతిరేకంగా విరుచుకుపడ్డారు. ఫలితంగా ఇప్పటి ఈ పనులు ప్రారంభం కాలేదు. ఎప్పుడు పనులు ప్రారంభిస్తే.. అప్పుడు ప్రభుత్వానికి తగిన శాస్తి చెప్పటానికి జనం సిద్ధంగా ఉన్నామని ఉత్తరాంధ్ర జనం రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నారు.

రెండింతలకు పైగా సామర్థ్యం ఉన్న కొవ్వాడ ప్రాజెక్టు తో పోల్చి చూస్తే, అనకాపల్లి న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టు కోసం, ఎన్టీపీసీ, 2,000 ఎకరాల భూమి కావాలని అనడం సబబుగా లేదు. పైగా, అటువంటి ప్రాజెక్ట్ కోసం, రోజుకు 3 00 కోట్ల గాలనుల నీరు కావాలని అనడం కూడా సమంజసం కాదు. పోలవరం ప్రాజెక్టు నుంచి లభ్యమయ్యే నీరు వచ్చిన తర్వాత కూడా, విశాఖ అనకాపల్లి ప్రాంతంలో నీటి కొరత ఉండగలదు. ఆ విషయం దృష్టిలో పెట్టుకుని, ఎన్టీపీసీ తీర ప్రాంతంలో, సముద్రం నీటిని శుద్ధి పరిచే సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలి.

ఇక ఫుకుషిమా స్థితే

న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టు ఎంత ప్రమాదకరమో, జపాన్ లో ఫుకుషిమా న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టు లో, 2011 లో జరిగిన అతి ఘోరమైన ప్రమాదం తర్వాత, ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు స్పష్టంగా అవగాహన వచ్చింది. ఆ ప్రమాదం కారణంగా, చాలా మంది ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, లక్ష మంది ప్రజలు నిర్వాసితులు అయ్యారు. ప్రమాదానికి గురి అయిన న్యూక్లియర్ రియాక్టర్ల నుంచి రోజూ వస్తున్న వేల టన్నుల అణుధార్మిక జలాలను, ఈ రోజు వరకు జపాన్ ప్రభుత్వ సంస్థలు శుద్ధి చేయలేక పోతున్నాయి. అప్పుడే అణుధార్మిక కాలుష్యానికి గురి అయిన 5 లక్షల టన్నుల జలాలు, పసిఫిక్ మహా సముద్రంలో కలిసాయి. ఈ రోజు అంచనాల ప్రకారం, 2011 లో ప్రమాదం జరిగిన రియాక్టర్లను పూర్తిగా శుద్ధి చేయాలంటే, 2050 సంవత్సరం వరకు సాధ్యం కాదు. అందుకు 18000 కోట్ల డాలర్లు ఖర్చు అవ్వగలదని జపాన్ ప్రభుత్వం అంచనా వేసింది. కాని నిపుణుల అంచనాల ప్రకారం, రియాక్టర్ల శుద్ధి ఇంకొక 30–.. 40 సంవత్సరాలు పడుతుంది. ఖర్చు అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి . ఒకవేళ అటువంటి ప్రమాదం జరిగితే, అందువలన కావాల్సిన ఖర్చు భరించడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. ఫుకుషిమా వంటి ప్రమాదం, కొవ్వాడ, అనకాపల్లి న్యూక్లియర్ పవర్ ప్రాజెక్ట్ ల లో, ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందని గుర్తించాలి, అని మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఈఏఎస్ శర్మ హెచ్చరించారు.

సోలార్ పవర్ తో .. ఎంతో లాభం..

కొవ్వాడ, అనకాపల్లి న్యూక్లియర్ పవర్ ప్రాజెక్ట్ ల లో కలిగే ఉద్యోగ అవకాశాలు అంతంతే.. స్థానికులకు ఉద్యోగావకాశాలు చాలా తక్కువ. ఆ ప్రాజెక్టులను తయారుచేసే సంస్థలు విదేశాల్లో ఉండటం వలన, ఆయా దేశాల్లో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటాయి. అంత ప్రమాదకరమైన న్యూక్లియర్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సామాన్య ప్రజలకు అందుబాటులో లేని ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేసే బదులు, ప్రతి గ్రామంలో, ఒక మెగావాట్ కు కావాల్సిన రూఫ్ టాప్ సోలార్ ప్యానెళ్లను, సోలార్ ఇరిగేషన్ పంప్ సెట్లను ప్రజలకు అందచేస్తే, వారి అవసరాలకు కావాల్సిన ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేసుకుంటూ, డిస్కాంలకు మిగులు ఎలక్ట్రిసిటీ ని అమ్మి, అదనంగా ఆదాయం ఆర్జించే అవకాశం కలుగుతుంది. అదే కాకుండా, కేంద్రీకృతమైన న్యూక్లియర్ పవర్,

సోలార్ ప్లాంట్ ల కారణంగా, ట్రాన్స్మిషన్ వైర్ల లో వ్యర్థం అయ్యే ఎలెక్ట్రిసిటీని పొదుపు చేసుకోవచ్చు.పైన సూచించిన విషయాలను దృష్టిలో పెట్టుకుని, న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టులు, కేంద్రీకృతమైన సోలార్ ప్లాంట్ ల బదులు, సోలార్ రూఫ్ టాప్, సోలార్ ఇరిగేషన్ పంపుసెట్లు ప్రజలకు సులభంగా అందచేసి, వారు ఉత్పత్తి చేసే మిగులు ఎలక్ట్రిసిటీ ని గిట్టుబాటు ధరకు డిస్కామ్ లకు అమ్మే పథకాన్ని చేపడితే, అందువలన లక్షలాది మంది ప్రజలు లాభపడతారు. అటువంటి పథకాన్ని ఆలస్యం చేయకుండా చేపట్టాలని, అనకాపల్లి లో నిర్మిస్తామని ముందుకు వచ్చిన ఎన్టీపీసీ ప్రతిపాదికను ఆమోదించకూడదని మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఐఈఎస్ శర్మ అభ్యర్థిస్తున్నారు.

# అబ్బా నభా ఆ కొంటె చూపుతో పడేశావ్



సుదీర్ బాబు హీరోగా నటించిన నన్ను దోచుకుందువటే సినిమా తో హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ నభా నటేష్. మొదటి సినిమాతోనే మంచి పేరును దక్కించుకుంది. అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఉన్న హీరోయిన్ ఇండస్ట్రీకి దొరికింది అంటూ చాలా మంది ఆ సమయంలో ఆమెపై ప్రశంసల వర్షం కురిపించడం జరిగింది. ఆ సినిమా తర్వాత తెలుగు లో వరుసగా ఆఫర్లు వచ్చాయి. చిన్నా చితకా ఆఫర్లు చేస్తున్న సమయంలో డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ హీరోగా రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో హీరోయిన్ గా ఛాన్స్ దక్కింది. ఆ సినిమాలో మరో హీరోయిన్ ఉన్నా కూడా ఈమె డామినేషన్ క్లీయర్ గా కనిపించింది. ముద్దుగుమ్మ నభా ఇస్మార్ట్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత రవితేజ తో కలిసి నటించే అవకాశం దక్కించుకుంది. అంతే కాకుండా సోలో బ్రతుకే సో బెటర్ ఇంకా అల్లుడు అదుర్స్.. మాస్ట్రో ఇలా పలు సినిమాల్లో ఛాన్స్ దక్కించుకుంది. కానీ సక్సెస్ అవ్వలేక పోయింది. దాంతో ఈ మధ్య ఆఫర్లు రావడం లేదు. అయినా కూడా ఈ అమ్మడి సోషల్ మీడియా జోరు మాత్రం కంటిన్యూ అవుతోంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అలా ఓర కంట చూస్తూ.. నాలుక బయటకు పెట్టి కవ్విస్తున్న ఈఅమ్మడిని చూస్తూ ఎవరికైనా కూడా బాబోయ్ అనిపించాల్సిందే. కొంటె చూపుతో ఈ అమ్మడు పడేస్తోంది అంటూ ఈ ఫోటో కు తెగ కామెంట్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ పోటో తెగ వైరల్ అవుతోంది.


# 'పాపతో పైలం'.. మాస్ ఐటమ్ సాంగ్ తో మొదలైన మ్యూజికల్ 'హంట్'..!





నైట్రో స్టార్ సుధీర్ బాబు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ స్పెషల్ యాక్షన్ థ్రిల్లర్ "హంట్". 'గన్స్ డోన్ట్ లై' అనే ట్యాగ్ లైన్ తో రూపొందుతున్న ఈ సినిమాలో అతను యాక్షన్ ప్యాక్డ్ పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషిస్తున్నాడు. ఇందులో 'ప్రేమిస్తే' భరత్ – సీనియర్ నటుడు శ్రీకాంత్ మేకా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'హంట్' ప్రచార చిత్రాలు మరియు టీజర్ అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ నేపథ్యంలో తాజాగా సినిమాలోని 'పాపతో పైలం' అనే ఫస్ట్ సింగిల్ లిరికల్ వీడియోని లాంచ్ చేయడంతో మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. 'పాపతో పైలం' అనేది ఎనర్జిటిక్ ఐటమ్ నంబర్ అని చెప్పాలి. ఇందులో క్రాక్ బ్యూటీ అప్సర రాణి ఐటమ్ భామగా ఆడిపాడింది. సుధీర్ బాబుతో పాటుగా శ్రీకాంత్ మరియు భరత్ కూడా ఈ పాటలో కనిపించారు. మ్యూజిక్ డైరెక్టర్ జిబ్రాన్ ఎనర్జిటిక్ కంపోజిషన్ లో వచ్చిన ఈ డ్యాన్స్ నంబర్ మాస్ ని బాగా ఆకట్టుకుంటోంది. సింగర్స్ మంగిలి మరియు నకాష్ అజీజ్ తమదైన శైలిలో హుషారుగా ఆలపించారు. గీత రచయిత కాసర్ల శ్యామ్ ఈ పాటకు లిరిక్స్ అందించారు. స్పెషల్ సెట్ లో షూట్ చేసిన ఈ పార్టీ సాంగ్ లో సుధీర్ మరియు అప్సర తమ స్టెప్పులతో డ్యాన్స్ ఫ్లోర్ ను కదిలించారు. భరత్ – శ్రీకాంత్ కూడా వీరికి సహకారం అందించారు. తన హాట్ హాట్ డ్యాన్సులతో భూమ్ బద్దల్ కొట్టే అప్సర.. ఈసారి పటాకా సాంగ్ లో మాస్ స్టెప్స్ తో వేట సాగించింది. "హంట్" చిత్రానికి మహేష్ దర్శకత్వం వహిస్తుండగా.. భవ్య క్రియేషన్స్ పతాకంపై వి. ఆనంద ప్రసాద్ నిర్మిస్తున్నారు. అరుల్ విన్సెంట్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. వివేక్ అన్నామలై ఆర్ట్ డైరెక్టర్ గా.. ప్రవీణ్ పూడి ఎడిటర్ గా వర్క్ చేస్తున్నారు. ఇకపోతే 'ముంబై పోలీస్' అనే మలయాళ చిత్రానికి రీమేక్ గా "హంట్" తెరకెక్కుతోందని వార్తలు వస్తున్నాయి. 2013 లో పృథ్వీరాజ్ సుకుమారన్ – రెహమాన్ – జయసూర్య ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మిస్టరీ థ్రిల్లర్ సూపర్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు అదే చిత్రాన్ని సుధీర్ బాబు – శ్రీకాంత్ – భరత్ లతో రీమేక్ చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. 'హంట్' మేకర్స్ మాత్రం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. టీజర్ ని బట్టి చూస్తే నిజమే అనిపిస్తోంది. ఇటీవల కాలంలో మలయాళ రీమేక్స్ తెలుగులో బాగానే వర్కవుట్ అవుతున్నాయి. మన నేటివిటీ మరియు తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసి హిట్టు కొడుతున్నారు. 'ప్రేమమ్' చిత్రాన్ని తెలుగుకు తగ్గట్టుగా తీసి డైరెక్టర్ చందూ మొండేటి సూపర్ హిట్ అందుకున్నాడు. త్రివిక్రమ్ శ్రీనివాస్ సహకారంతో 'భీమ్లా నాయక్' సినిమాని తెరకెక్కించి సాగర్ కె చంద్ర పర్వాలేదనిపించాడు. లేటెస్టుగా వచ్చిన 'గాడ్ ఫాదర్' సినిమా కూడా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. దర్శకుడు మోహన్ రాజా చేసిన చేంజెస్ తెలుగు ఆడియన్స్ ని ఆకట్టుకున్నాయి. సుధీర్ బాబు "హంట్" సినిమా కూడా మలయాళ రీమేక్ అయితే.. తెలుగుకు తగ్గట్టుగా మార్పులు చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఒరిజినల్ లో లేని విధంగా 'పాపతో పైలం' వంటి మాస్ ని ఆకట్టుకునే డ్యాన్స్ నంబర్ ని పెట్టారు. మరి త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# లైంగిక అవయవం గుండె లేదా మెదడు లాంటిది!


కథల విషయంలో ప్రయోగం చేయాలంటే బాలీవుడ్ యువహీరో ఆయుష్మాన్ ఖురానా తర్వాతే. విక్కీ డోనర్ మొదలు నేటి రిలీజ్ డాక్టర్ జి వరకూ అతడు ఎంచుకున్న దారి వేరు. ఇప్పుడు మేల్ గైనకాలజిస్ట్ పాత్రలో అతడు మరో ప్రయోగం చేసాడు. ఇందులో రకుల్ ప్రీత్ సింగ్ కథానాయిక. ప్రస్తుతం టీమ్ ప్రచారంలో బిజీబిజీగా ఉంది. ఓ ఇంటర్వ్యూలో రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్యలు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి. డాక్టర్ జి మూవీ ప్రారంభం నుండి హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. ఈ సినిమా కాస్టింగ్ కథాంశం సహా ప్రతిదీ చర్చనీయాంశమయ్యాయి. ముఖ్యంగా దాని కథ లో మ్యాటర్ ప్రతిసారీ చర్చకు వస్తోంది. భారతదేశంలో మగ గైనకాలజిస్ట్ పాట్లు ఎలా ఉంటాయనేదే ఈ సినిమా కాన్సెప్ట్. ఇది ఒక రకంగా యుక్తవయస్కుల లోగుట్టును ధైర్యంగా వివరించే ప్రయత్నం.



ఆయుష్మాన్ ఖురానా– రకుల్ జంటగా నటించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. అందాల కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ .. యుక్తవయసులో మగ గైనకాలజిస్ట్ వద్దకు వెళ్లడానికి సిగ్గుపడ్డట్లు వెల్లడించింది.




# బ్లాక్ బికినీలో భగభగ మరిగించిన రష్మిక



గత కొద్దిరోజులుగా రష్మిక మందన ఒంటరి దీవుల విహారం సంచలనంగా మారింది. అయితే ఈ విహారం ఒంటరిగానా జంటగానా? అనేదే అందరి సందేహం. అక్కడ ఒంటరిగా విహారం చేయడం లేదని తనతో పాటే ఒక ప్రముఖ యువహీరోతో జంటగా షికార్ చేస్తోందని గుసగుసలు వేడెక్కిస్తున్నాయి. అతడు ఉపయోగించిన సన్ గ్లాసెస్ నే తాను కూడా ధరించడంతో బాలా కుమారి ఇట్టే దొరికిపోయింది. విమానాశ్రయంలో వెళ్లేప్పుడు విడివిడిగా కనిపించినా మాల్దీవుల నుంచి లోన్ లీ ఫోటోలు షేర్ చేసినా కానీ ప్రస్తుతం ఈ భామ వ్యవహారాలపై ఎవరికీ నమ్మకం కుదరడం లేదు. ఎవరి సందేహాలు వాళ్లకు ఉన్నాయి. రష్మిక నుండి విటమిన్ సీ రోజువారీ మోతాదుకు సంబంధించిన టోన్డ్ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారుతున్నాయి. రష్మిక గత వారం మాల్దీవుల బీచ్ నుంచి అరుదైన ఫోటోలను షేర్ చేస్తోంది. కొద్దిసేపటి క్రితం మరో రెండు ఫోటోలను పోస్ట్ చేసింది. రష్మిక నల్లటి టూ–పీస్ లో ధడ పుట్టించింది. బికినీ బాడీని కవరప్ చేస్తూ పైన నార చొక్కా ధరించింది. ఎండలో అందమైన అల్లికతో ఉన్న హ్యాట్ ని ధరించింది. వీటన్నిటికీ మించి రష్మిక అలా కాలిపై కాలు వేసుకుని కూచున్న తీరు యువతరాన్ని ఆకర్షించింది